తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట | జోగులాంబ గద్వాల | వనపర్తి | నారాయణపేట | నాగర్ కర్నూల్
గురువారం
23 జనవరి 2025
పేజీలు : 08
Follow :

## అర్హులైన ప్రతి ఒక్కరికి
# సంక్షేమ పథకాలు

- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి
- ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలను పార్టీలకతీతంగా అమలు చేస్తున్నాం
- ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి



8లో..

## ప్రజలు గొలుసుకట్టు వ్యాపారాల
# జోలికి వెళ్ళవద్దు

- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్
- మల్టీ లెవెల్ మార్కెటింగ్ స్కీములతో ప్రజలు అప్రమత్తంగా వుండాలి
- ఆన్లైన్లో వ్యాపారంలో చేరి మీ కింద ఏజెంట్లను చేర్పించి లాభాలు పొందండి అనే మాయమాటలు నమ్మవద్దు
- గొలుసుకట్టు వ్యాపారం చేస్తూ ప్రజలను మోసం చేసిన విషమైన పోలీసు చొరవతో జిల్లాలో కేసులు నమోదు చేశాం



8లో..

## ప్రభుత్వ ఆసుపత్రులపై
# అసత్య వార్తలు



- ప్రజలను తప్పుదోవ పట్టిస్తే కఠిన చర్యలు
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**నర్సాపూర్, జనవరి 22, (జనంసాక్షి):** నర్సాపూర్ పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని బుధవారం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆకస్మికంగా పరిశీలించారు,అలాగే ఆస్పత్రిలోని అన్ని వార్డులను, స్టాక్ రిజిస్టర్లు, ఉద్యోగుల హాజరు రిజిస్టర్ లను రోగులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రుల్లో మందులు లేక రోగుల అవస్థలు పడుతున్నారని పేపర్లో వచ్చిన వార్తకు స్పందించి ఆసుపత్రిని ఆకస్మిక పరిశీలన చేయగా ఇది కేవలం అసత్య కథనం అని వాస్తవాలు లేవని కలెక్టర్ స్పష్టం చేశారు, ఆసుపత్రిలో సమర్థవంతంగా నిర్వహించడం జరుగుతుందని ఎటువంటి లోటుపాట్లు లేవని రోగులు తమంతట తాము చెప్పడం చూస్తే ఆసుపత్రి సిబ్బంది చాలా బాగా పనిచేస్తున్నారని అర్థమవుతుందని ఆయన అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో డాక్టర్లు సిబ్బంది విధి నిర్వహణపై నిఘానేత్రాల ద్వారా సమీకృత కలెక్టరేట్ కార్యాలయం నుండి పర్యవేక్షణ చేయడం జరుగుతుందని వివరించారు. ప్రజల కోసం నిరంతరం కృషి చేస్తున్న డాక్టర్లను ఈ సందర్భంగా అభినందించారు. డాక్టర్ల మనోధైర్యం దెబ్బతిని విధంగా అసత్య ప్రచారాలు చేస్తే ఇకపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరిండెంట్ పావని సంబంధిత వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత సమిష్టి బాధ్యత

- ప్రమాదాల నివారణ పై విద్యార్థులకు అవగాహన
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్




8లో..

## రెండు లక్షల రూపాయల
# రుణమాఫీ చేయాలి

- కొంగోడు ప్రజాపాలన గ్రామ సభలో తీర్మానం



8లో..

# ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధి జర్నలిస్టులే

- ఎన్నికల సర్వేలకు కేరాఫ్ జనంసాక్షి
- నిజాలు నిర్భయంగా రాయడంలో "జనంసాక్షి" కీలక పాత్ర
- జనంసాక్షి క్యాలెండర్ ఆవిష్కరణలో చేర్యాల సీఐ ఎల్. శ్రీను




చేర్యాల, జనవరి 22, (జనంసాక్షి): ఎన్నికల సర్వేలకు కేరాఫ్‌గా నిలుస్తూ నిజాలను నిర్భయంగా రాయడంలో జనంసాక్షి కీలక పాత్ర పోషిస్తుందని చేర్యాల సర్కిల్ ఇన్స్పెక్టర్ సీఐ ఎల్.శ్రీను అన్నారు. బుధవారం చేర్యాల సర్కిల్ కార్యాలయంలో మండల రిపోర్టర్ అందె అశోక్‌తో కలిసి ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను సీఐ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిజాలను నిర్భయంగా రాయడంలో ముందుంటూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పని చేస్తుందని, కరోనా విపత్కర పరిస్థితుల్లో పేపరు పేజీలు పెంచి ప్రత్యేక కథనాలు ప్రచురించిందని, ప్రజా సంక్షేమం కోసం ప్రజా సమస్యల పరిష్కారానికి మీడియా ద్వారా కృషి చేస్తూ ఎన్నికల సర్వేలకు కేరాఫ్‌గా ముందుగా తుది ఫలితాలు ప్రకటిస్తుందని గుర్తు చేశారు. రాబోయే రోజుల్లో పత్రికా, ఎలక్ట్రానిక్ మీడియా మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ నరేందర్, శ్రీనివాస రావు, కానిస్టేబుల్ నవీన్, కవిత, మంజుల తదితరులు పాల్గొన్నారు.

# అయ్యవారిపల్లిలో భారీ మొసలి

- కృష్ణా నదిలో వదిలిన ఫారెస్ట్ అధికారులు



పెబ్బేరు, జనవరి 22, (జనంసాక్షి): పెబ్బేరు మండలంలోని అయ్యవారిపల్లి గ్రామస్తులు బీచుపల్లి ఇంటి ఆవరణలో ఉన్న సీతాఫలం చెట్లపొదల్లో భారీ మొసలి కనిపించింది. కవిత భయాందోళనకు గురై గట్టిగా కేకలు వేస్తూ సమీపంలో ఉన్న ముత్త లక్ష్మణ్ నాయుడుకు సమాచారం ఇచ్చారు.గ్రామ సమీపంలో ఉండే జూరాలకాల్వలో భారీ మొసలిని గుర్తించిన లక్ష్మణ్ నాయుడు వెంటనే వనపర్తి జిల్లా కేంద్రంలోని సాగర్ స్నేక్ వ్యవస్థాపకులు. కృష్ణ సాగర్ ఫోన్ ద్వారా సమాచారంతో తన శిష్య బృందంతోనా అయ్యవారిపల్లి గ్రామానికి చేరుకొన్నారు. బీచుపల్లి ఇంటి దగ్గర ఉన్న11 ఫీట్ల పొడవు230 కేజీల బరువు గల భారీ మొసలిని సాగర్ శిష్య బృందం గోపాల్ యాదవ్. చందు సహకారంతోన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా మొసల్ని తాళ్ల తోన కట్టి బంధించారు. మూడు గంటల నుంచి మొసలి బారిన ఎవరు పడకుండా గ్రామ ప్రజలను అప్రమత్తం చేస్తూ పోలీస్ హెడ్ కానిస్టేబుల్ రెడ్డి బందోబస్తును పెంచారు. ఈ సందర్భంగా చీర్ల.కృష్ణ సాగర్ మాట్లాడుతూ ఎండాకాలం తాళం సమీపించి నందున చెరువుల్లో కుంటల్లో కాలువల్లో నీటి తగ్గడం వల్ల కాలువలకు సమీపంలో ఉన్న పంట పొలాల్లోకి, ఇళ్లల్లోకి మొసలిలు చొరబడుతున్నాయి ప్రజలందరూ ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ కనబడితే 9985545526 నాకు సమాచారం ఇవ్వగలరని తెలిపారు. అనంతరం అయ్యవారిపల్లి గ్రామ కార్యదర్శి స్వాతి పెబ్బేరు ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ రాణికి గ్రామసుల ఆధ్వర్యంలో మొసలిని అప్పగించడం జరిగింది. అనంతరం కృష్ణా నది సమీపంలో మొసలి వదిలి ప్రజలకు రక్షణ కల్పించారు.

## తహసిల్దార్‌ను సన్మానించిన బిఆర్ఎస్ నాయకులు



కృష్ణ, జనవరి 22, (జనంసాక్షి): కృష్ణ మండల నూతన తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన వెంకటేష్‌ను బుధవారం కున్సి గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఘనంగా స్వాగతం పలికి సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, మహదేవ్, సురేష్, భీమ్ గోపాల్, కురుమూర్తి, శివప్ప, పాల్గొన్నారు. ఈ సందర్భంగా తహశీల్దార్ వెంకటేష్ మాట్లాడుతు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని మండల అభివృద్ధికి సహకరించాలని కోరారు.

## పేదల సంక్షేమం కోసమే ప్రజాపాలన

- యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కిరణ్ కుమార్ గౌడ్



న్యాల్‌కల్, జనవరి 22, (జనంసాక్షి): పేదల సంక్షేమం కోసమే రాష్ట్ర ప్రభుత్వం, ప్రభుత్వ యంత్రాంగం పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరిని ఎంపిక చేసి ఆదుకు నేందుకే "ప్రజాపాలన" కార్యక్రమాన్ని చేపడుతోందని, మండలంలోని ప్రజానీకం ప్రభుత్వ పథకాలను లబ్ది పొందే దుకు దరఖాస్తు చేసు కోవాలని మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కిరణ్ కుమార్ గౌడ్ అన్నారు. బుధవారం కిరణ్ కుమార్ గౌడ్ "జనంసాక్షి"తో మాట్లాడుతూ.. ఈనెల 24 వరకు జరగనున్న "ప్రజా పాలన" గ్రామ సభల్లో ప్రజానీకం అధిక సంఖ్యలో హాజరై రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆర్థిక సాయం, తదితర పథకాలను లబ్ధి పొందేందుకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మండలంలోని ఆయా గ్రామాల్లో ప్రత్యేక అధికారి, గ్రామ పంచాయతీ అధికారి పర్యవేక్షణలో జరగనున్న "ప్రజా పాలన" గ్రామ సభలకు అధిక సంఖ్యలో తరలివచ్చి, దరఖాస్తు చేసుకొని గ్రామ సభలను విజయవంతం చేయాలని కోరారు.

# మండల వనరుల కేంద్రానికి టిపిటిఎఫ్ చేయూత

- కుర్చీలు, ఫ్లోర్ మ్యాట్ బహుకరణ



మునిపల్లి, జనవరి 22, (జనంసాక్షి): సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండల వనరుల (ఎంఆర్సి) కార్యాలయానికి టీపీటీఎఫ్ మునిపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో 50 కుర్చీలు, ఫ్లోర్ మ్యాట్ సంఘం తరపున అందజేశారు. బుధవారం టిపిటిఎఫ్ మండల అధ్యక్షులు నిలి లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి గల్లా సంతోషమ్మ సంఘం నాయకులతో కలిసి బహుకరించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి భీమ్ సింగ్ మాట్లాడుతూ ఉపాధ్యాయ సంఘాలు అంటే ఉపాధ్యాయుల హక్కుల కోసం ఉపాధ్యాయుల సమస్యలు తీర్చడం కోసం,వారు పనిచేస్తున్న బడి బాగు కోసం పోరాటం చేయడం చూస్తూ ఉంటాం.. కానీ మునిపల్లి మండల టిపిటిఎఫ్ శాఖ ఒక కొత్త ఒరవడికి నాంది చూపుతూ...బడుల పర్యవేక్షణకు నిలయమైన ఎంఆర్సి కేంద్రానికి ఎంతో కొంత వసతులు కల్పించాలని గొప్ప ఉద్దేశంతో 50 కుర్చీలు, ఫ్లోర్ మ్యాట్ విరాళంగా అందించడం హర్షించదగ్గ విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ మండల అధ్యక్షులు నీలి లక్ష్మణ్ ప్రధాన కార్యదర్శి శ్రీమతి గల్ల సంతోషమ్మ మండల నోడల్ ఆఫీసర్ భాస్కర్, టిపిటి ఎఫ్ నాయకులు అశోక్, అమీనుద్దీన్, గోవర్ధన్, శ్రీనివాస్, ఎంఐఎస్ కోఆర్డినేటర్ నరేష్‌లు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సంఘం యువజన అధ్యక్షులుగా సంబు జయప్రకాశ్ శెట్టి



పెబ్బేరు, జనవరి 22, (జనంసాక్షి): ఆర్యవైశ్య మహాసభ వనపర్తి జిల్లా యూత్ అధ్యక్షులుగా సంబు జయప్రకాశ్ శెట్టిని ఎన్నికయ్యారు. వనపర్తి జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఇటికూరు బుచ్చయ్య శెట్టి బుధవారం తెలిపారు. వనపర్తి జిల్లా ఆర్యవైశ్య యూత్ అధ్యక్షులుగా పెబ్బేర్ పట్టణానికి చెందిన సంబు జయప్రకాశ్ శెట్టి ఎన్నిక చేశారు. జిల్లాలోని పలువురు ఆయన ఎన్నిక పట్ల హర్ష వ్యక్తం చేశారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగించుకోవాలి

- జిల్లా కలెక్టర్ సంతోష్




గద్వాల నడిగడ్డ, జనవరి 22, (జనంసాక్షి): ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ది పొందేందుకు అర్హులైన ప్రతి ఒక్కరు గ్రామ, వార్డు సభలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ తెలిపారు. బుధవారం గద్వాల మున్సిపాలిటీలోని వార్డు 27లో నిర్వహించిన ప్రజా పాలన వార్డు సభలో జిల్లా కలెక్టర్, స్థానిక శాసన సభ్యులు బండ్ల కృష్ణ మోహన్ రెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 26 నుండి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల అమలు చేయనుందని తెలిపారు. ఈ సందర్భంగా నిన్నటి నుండి జిల్లా వ్యాప్తంగా 84 గ్రామ సభలు నిర్వహించబడ్డాయని, ప్రస్తుతం వార్డు సభలు కూడా కొనసాగుతున్నాయని తెలిపారు. 27, 36, 24 వార్డులను కలిపి ఒకటిగా వార్డు సభ నిర్వహించబడిందని తెలిపారు. ఈ కార్యక్రమాలలో అదనపు కలెక్టర్ నర్సింగ రావు, గద్వాల మున్సిపల్ కమిషనర్ దశరథ్, వార్డు కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

- టీజీఐఐసీ చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి



సదాశివపేట, జనవరి 22, (జనంసాక్షి): రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందించడమె ప్రభుత్వ లక్ష్యమని టీజీఐఐసీ చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి అన్నారు. బుధవారం సదాశివపేట మున్సిపాలిటీ పరిధిలోని రెండవ వార్డ్ శివపురి కాలనీలో నిర్వహించిన వార్డు సభలో నిర్మల జగ్గారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ గత పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో పేదలకు కనీసం రేషన్ కార్డులు కూడా ఇవ్వలేదని, డబల్ బెడ్ రూములు ఇస్తామని మోసం చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిడిసి చైర్మన్ గడీల రామ్ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు, మార్కెట్ కమిటీ చైర్మన్ సదాకుల కుమార్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంది కృష్ణ, వార్డ్ కౌన్సిలర్ పరంజ్యోతి, మున్సిపల్ కౌన్సిలర్లు పిల్లోడి విశ్వనాథం, పట్నూరి నాగరాజ్ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిరు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మునిపల్లి సత్యనారాయణ, మున్సిపల్ కమిషనర్ ఉమా, మున్సిపల్ ఇంజనీర్ రాజేష్, టిపిఓ భాస్కర్, మాజీ కౌన్సిలర్ రాయపాడు రమేష్, నాయకులు తుల్జారాం, కోడూరి శరత్, వాజీద్, విష్ణువర్ధన్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రియల్ ఎస్టేట్ రంగం పతనం

- అన్ని రకాల వ్యాపారాలపై ప్రభావం
- అప్పుల్లో కూరుకుపోయిన రియల్టర్లు





**వనపర్తి, జనవరి 22, (జనంసాక్షి):** ఏడాది క్రితం వరకు వనపర్తి జిల్లా రియల్ ఎస్టేట్ వ్యాపారానికి స్వర్గధామంగా ఉండేది. వనపర్తి కేంద్రంగా నూతన జిల్లా ఏర్పాటైనప్పటి నుంచి ఈ ప్రాంతంలో హైదరాబాద్‌కు మించిన స్థాయిలో భూములు, ప్లాట్ల ధరలు ఉండేవి. కొత్తకోట, పెబ్బేరు, గోపాల్ పేట, ఖిల్లా ఘనపురం తదితర మండలాల్లో కూడా ప్లాట్ల ధరలు సామాన్యుడికి అందనంత దూరంలో కొనసాగాయి. కాని గత ఏడాది చివరలో అసెంబ్లీ ఎన్నికల నోటిఫికేషన్ రాక ముందు నుంచే భూములు ప్లాట్ల క్రయవిక్రయాలు పూర్తిగా స్తంభించిపోయాయి. దీంతో రియల్ ఎస్టేట్ వ్యాపారం కుదేలు కావడంతో ఆ రంగంపై ఆధారపడ్డ వ్యాపారులు, బ్రోకర్లకు కడగండ్లు మొదలయ్యాయి. పిల్లల పెళ్ళిళ్ళు, అత్యవసర సమయాల్లో వైద్య చికిత్సల కోసం ప్లాట్లను అమ్ముకొందామని చూస్తే కొనే వాళ్ళు కరువయ్యారని, లేకుంటే అతి తక్కువ దరలకు అడుగుతున్నారని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అవసరానికి పనికొస్తాయన్న నమ్మకంతో అప్పులు చేసి ప్లాట్లను కొంటే, కొత్త ప్రభుత్వం వచ్చిప్పటి నుంచి వాటిని కొనేవారే లేరని, దీంతో వడ్డీలు పెరిగి పోయాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### రెండేళ్ళయినా ధరలు పెరగడంలే

రియల్ ఎస్టేట్ రంగం మంచి బురీమ్‌లో ఉందన్న ఆశతో అప్పులు చేసి ప్లాట్లు కొన్నారు. కాని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత భూములు, ప్లాట్ల క్రయ విక్రయాలు ఢమాలు అన్నాయి. రెండేళ్ళయినా కొనే వారు లేక పెట్టిన పెట్టుబడి కూడా చేతికి రాలేదని పలువురు వాపోతున్నారు. దీంతో అప్పులు పెరిగాయన్న దిగులు వారిలో కొనసాగుతున్నది. రూ.10 లక్షల స్థలం కొనుగోలు చేస్తే ఏడాదికో లేదా రెండేళ్లకో కనీసం రూ.2 లక్షల నుంచి రూ.5 లక్షల వరకు లాభాలు వస్తాయని నమ్మకం ఉండేది. ఇది నిన్నటి మాట. ప్రస్తుతం ఏడాది పైగా జిల్లాలో రియల్‌ఎస్టేట్ వ్యాపారాలు పూర్తిగా తగ్గు ముఖం పట్టడంతో పెట్టిన సొమ్ము కూడా ఏడాది కాదు కదా రెండు సంవత్సరాలైనా తిరిగిని రాని పరిస్థితులు నెలకొంటున్నాయి. జిల్లా వాసులే కాకుండా ఇతర జిల్లాల వాసులు కూడా వనపర్తికి వచ్చి ఇంటి స్థలాలు,గతంలో భూములు కొనుగోలు చేసి అంతో ఇంతో లాభాలు గడించే వారు.కాని ప్రస్తుతం జిల్లాలో ఇంటి స్థలాలను, పొలాలను కొనుగోలు చేసేందుకు వెనకడుగు వేస్తున్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారులు రూ.కోట్ల పెట్టుబడి పెట్టి నగర శివార్లలో వేసిన లేఔట్లలోని స్థలాలు అమ్ముడుపోవడం లేదు. దీంతో అప్పు తెచ్చిన నగదుకు వడ్డీలు కట్టలేక అప్పుల పాలవుతున్నారు.

### తగ్గుముఖం పట్టిన డిమాండ్

ఏడాది నుంచి రియల్ ఎస్టేట్ వ్యాపారం పూర్తిగా తగ్గుముఖం పట్టింది. దీనికి తోడు గోరుచుట్టుపై రోకలి పోటులా ప్రభుత్వం తీసుకొన్న అనాలోచిత నిర్ణయం వల్ల రియల్ ఎస్టేట్‌పై పెట్టుబడులు పెట్టేందుకు సామాన్య, మధ్య తరగతి వాసులు తీవ్ర భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇంటి స్థలాలు కొనుగోలు చేయడానికి విపరీతమైన నిబంధనలు అమలు చేయడంతో రియల్‌ఎస్టేట్ వ్యాపారం పూర్తిగా పడిపోయింది. ప్లాట్లు, వెంచర్లకు విధిగా ఎల్ ఆర్ఎస్ చేసుకోవాలని నిబంధనలు పెట్టడంతో రియల్ ఎస్టేట్ వ్యాపారులు నానా ఇబ్బందులు పడుతున్నారు. ఒక్కో ప్లాటుకు లక్షలాది రూపాయలు చెల్లించి వాటిని క్రమబద్దీకరించాల్సి ఉన్నందున కొనుగోలు దారులు ముందుకు రావడం లేదు.ప్లాట్లు అమ్మడుపోతాయన్న నమ్మకంతో అప్పులు చేసిన వ్యాపారుల వడ్డీలు విపరీతంగా పెరుగుతున్నాయి. చేసిన అప్పులకు వడ్డీలు కట్టలేక ఇబ్బందుల పారవుతున్నారు. ప్రస్తుతం రిజిస్ట్రేషన్లు నిలిచిపోవడంతో ఎక్కడి వారు అక్కడ గప్‌చుప్ అయ్యారు. ప్రతి నిత్యం సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో 100కు పైగా రిజిస్ట్రేషన్లు జరిగేవి. ప్రస్తుతం 25,30 కూడా రిజిస్ట్రేషన్లు కావడం లేదని అధికారులు, స్టాంపు వెండర్లు, డాక్యుమెంటు రైటర్లు అంటున్నారు. దీంతో అటు ప్రభుత్వ ఆదాయానికి గండిపడటమే కాకుండా ఇటు రియల్ ఎస్టేట్ వ్యాపారాన్ని నమ్ముకొని పెట్టుబడులు పెట్టిన వారికి తీవ్ర నష్టాలు ఏర్పడుతున్నాయి. వనపర్తి చుట్టుపక్కల వేసిన లేఔట్లు అమ్ముడు పోవడం లేదని, రియల్‌ఎస్టేట్ వ్యాపారులు పేర్కొంటున్నారు. రోజురోజుకు పడిపోతున్న భూ క్రయ విక్రయ వ్యాపారంతో రియల్ ఎస్టేట్ రంగం పతనం కావడం ప్రత్యక్షంగా, పరోక్షంగా వ్యాపారాలపై ప్రభావం చూపనుందని చెప్పవచ్చు.

## మృతుడి కుటుంబానికి బీఆర్ఎస్వీ నేత ఆర్థిక సాయం



**వనపర్తి, జనవరి 22, (జనంసాక్షి):** వనపర్తి జిల్లా, గోపాలపేట మండల పరిధిలోని బుద్దారం గ్రామానికి చెందిన పానుగంటి చిన్న బుచ్చన్న బుధవారం మృతి చెందారు. మరణవార్త తెలుసుకున్న భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకులు ఎస్.శ్రావణ్ కుమార్ పానుగంటి చిన్న బుచ్చన్న ఇంటికి వెళ్ళి పరామర్శించారు. అంత్యక్రియల ఖర్చుల కోసం మానవతా దృక్పథంతో రెండు వేల రూపాయల ఆర్థిక సహాయం చేశారు. మృతుడి కుటుంబ సభ్యులకు సంతాపం తెలియజేసి ధైర్యంగా ఉండాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో బుద్దారం గ్రామస్థులు, బంధువులు పానుగంటి కుర్మయ్య, పానుగంటి ఓంకార్, పెద్ద వెంకటేష్, కొండయ్య, పాల్గొన్నారు.

## ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన



**కృష్ణ, జనవరి 22, (జనంసాక్షి):** ఆర్‌బిఐ సౌజన్యంతో విడ్స్ ఆధ్వర్యంలో బుధవారం క్రిష్ణ మండలంలోని కున్సీ గ్రామంలో ఆర్థిక అక్షరాస్యత అవగాహన కార్యక్రమము నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ చాంద్ సుల్తానా, కౌన్సిలర్ రంగమొల్ల దశరథ్ మాట్లాడుతూ ఆర్థిక అక్షరాస్యతపైన అవగాహన కల్పించారు. బ్యాంకు ఖాతాల పరిచయాలు, రకాలు, డిపాజిట్ ఖాతాలు, లోన్ సౌకర్యంతో అదనపు ప్రయోజనాలు గురించి వివరించారు. భీమా,పెన్షన్ల ఉత్పత్తులు, ఎలక్ట్రానిక్ బ్యాంకింగ్, ముద్ర యోజన పథకం, సుకన్య సమృద్ధి, వాత్సల్య స్కీమ్ సైబర్ క్రైమ్ గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వెంకటెష్, పంచాయితీ సెక్రటరీ స్వామి, దశరథ్ భీమ్ సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఇప్పట్లో పథకాలు పేదలకు అందేనా?

- బీజేపీ మండల ప్రసిడెంట్, అజిత్ సింహ రెడ్డి



నర్వ మండల బీజేపీ ప్రసిడెంట్ తిలేటి అజిత్రెడ్డి సింహరెడ్డి ప్రభుత్వం నిర్వహిస్తున్న పథకాల అమలుపై ప్రెస్ మీట్లో మండి పడ్డారు. ప్రజాపాలనలో ఆరు పథకాల అమలుపై దరఖాస్తులు తీసుకొని సర్వే చేయించి ఇపుడు మరల గ్రామ సభలు నిర్వహించి ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా రేషన్ కార్డు భూమి లేని వారికీ ఆత్మీయ భరోసాలపై మళ్ళీ దరఖాస్తులు ఇవ్వాలని చెప్పడం ఎంత వరకు సబబు అని ప్రశ్నించారు. కాకమ్మ కబుర్లతో కాలయాపన చేయకుండా వీలైనంత తొందరగా హామీలు నెరవేర్చాలని ప్రభుత్వాన్ని కోరారు.

## కొటకొండ, గార్లపాడు మండలాల ఏర్పాటుకు ఎంపి.అరుణ హామీ



**నారాయణపేట జిల్లా ప్రతినిధి, జనవరి 22, (జనంసాక్షి):** కోట కొండ ,గార్లపాడ్ కొత్త మండలాల ఏర్పాటుకు కృషి చేస్తానని పాలమూరు ఎంపి.డి కే.అరుణ హామీ ఇచ్చారు. బుధవారం పాలమూరు పార్లమెంట్ పరిధిలోని కోయిలకొండలో మండలంలో ఎంపీ అరుణ పర్యటించారు. ఈ సందర్భంగా నారాయణపేట జిల్లా కొటకొండ, మహబూబ్‌నగర్ జిల్లా గార్లపాడును మండలాలుగా ఏర్పాటు చేయాలని ఎంపీ అరుణకు స్థానికులు పార్టీ నాయకులు వినతులు సమర్పించారు. అందుకు సానుకూలంగా స్పందించిన ఎంపీ అరుణ ఎంపీటీసీ సీట్లు, పాపులేషన్ వివరాలు అడిగి తెలుసుకున్ననారు. సాధ్యాసాధ్యాలపై అధికారులతో చర్చించి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. మండలాల ఏర్పాటుకు నా వంతు కృషి చేస్తా అన్నారు.

## భేటీ బచావో భేటీ పడవో దశాబ్ది ఉత్సవాలు




**సంగారెడ్డి ప్రతినిధి, జనవరి 22, (జనంసాక్షి):** జిల్లా శిశు సంక్షేమ శాఖ మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో మిషన్ శక్తి భేటీ బచావో భేటీ పడవో దశాబ్ది ఉత్సవాలు జడ్.పి.హెచ్.ఎస్ మామిడిపల్లి పాఠశాలలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యకమంలో భాగంగా బాలికల ప్రాముఖ్యతను తెలియజేస్తూ బాలికలు అన్ని రంగాలలో ముందు వుండాలని బాల బాలికలు సమానమని విద్య ప్రాముఖ్యతను తెలియజేస్తూ విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించి, బైక్, సైకిల్ ర్యాలీ, ప్రభాత ఫేరి, సిగ్నేచర్ క్యాంపెయిన్ తదితర కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యకమానికి ముఖ్య అతిథిగా ఎంఈఓ జోగప్ప హాజరైనారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళ సాధికారిత కేంద్రం సమన్వయ కర్త పల్లవి, ప్రిన్సిపల్ సుజాతా,సూపర్వైజర్ సునీత బాయి, విశాల,అంగన్వాడీ టీచర్స్, పాఠశాల సిబ్బంది,విద్యార్థులు,యూత్ సభ్యులు, ఆశ, ఏఎన్ఎం పాల్గొన్నారు.

## నిజాలను నిర్భయంగా పాఠకులకు అందిస్తున్న ‘జనంసాక్షి’

- టీజీఐఐసీ చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి



**కొండాపూర్, జనవరి 22, (జనంసాక్షి):** సమాజంలో జరుగుతున్న సంఘటనలను నిర్భయంగా పాఠకులకు ‘జనంసాక్షి’ దినపత్రిక అందిస్తుందని టీజీఐఐసీ చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రమైన సంగారెడ్డి నిర్మల జగ్గారెడ్డి నివాసంలో సిడిసి చైర్మన్ రామ్ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ వై. ప్రభు, యూత్ కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షులు సునీల్‌తో కలిసి ‘జనంసాక్షి’ 2025 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా నిలుస్తూ నిర్భయంగా కథనాలను జనంసాక్షి దినపత్రిక ప్రచురిస్తుదన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు చేదవేసే విధంగా వార్తా కథనాలు ఉండాలని అన్నారు. ఆమె వెంట కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

## సంక్షేమ పథకాల అమల్లో కాలయాపన తగదు



**న్యాల్‌కల్, జనవరి 22, (జనంసాక్షి):** అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాల అమల్లో కాలయాపన చేయడం ఎంత మాత్రం సరికాదని, అర్హతలున్న సంక్షేమ పథకాలను లబ్ధి పొంద లేకపోతున్నామని మండలంలోని గుంజేటి గ్రామానికి చెందిన పలువురు వాపోయారు. బుధవారం జరిగిన “ప్రజా పాలన” గ్రామసభలో ప్రత్యేక అధికారి సురేష్ కుమార్, పంచాయతీ కార్యదర్శి సంతోష్, ఆయా శాఖలకు చెందిన అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. అసంపూర్తిగా రైతు రుణ మాఫీ, ఇంతవరకు అందని రైతు భరోసా, ఆసరా పింఛన్లు, ఉచిత విద్యుత్, తదితర సంక్షేమ పథకాలను అమలు చేయడంలో ప్రభుత్వం, ప్రభుత్వ యంత్రాంగం కాలయాపన చేయడం ఎంత మాత్రం సరికాదని సభలో పలువురు గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో అధికార పార్టీ గ్రామ అధ్యక్షుడు బొమ్మ రవికుమార్, బండి జగదీష్, తదితరులతో పాటు విపక్ష పార్టీలకు చెందిన శ్రేణులు గడిల ప్రభాకర్, చాకలి సంగమేశ్, పుండరీకం, అశోక్, వీరు, పాల్గొన్నారు. నిర్వహించిన “ప్రజాపాలన” గ్రామసభలో స్థానిక యువకులు, రైతులు, రైతు కూలీలు, మహిళలు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

# అంబేద్కర్ ఆలోచనలకు అనుగుణంగా మోదీ సంక్షేమ పాలన

➤ బిజెపి నాయకులు సబిరెడ్డి వెంకట్రెడ్డి, పురుషోత్తం రెడ్డి



**వనపర్తి క్రైమ్, జనవరి 22, (జనంసాక్షి):** వనపర్తి మండలం మెంటేపల్లి గ్రామంలో మండల అధ్యక్షుడు వెంకటేష్ అధ్యక్షతన సంవిధాన్ గౌరవ అభియాన్‌లో భాగంగా ఎస్సీ కాలనీలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సబిరెడ్డి వెంకటరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రధాని మోదీ బిజెపి పార్టీకి బాబాసాహెబ్ డా.బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగమే శిరోధార్యమని కానీ కాంగ్రెస్ పార్టీ ఏనాడు అంబేద్కర్ రాజ్యాంగాన్ని గౌరవించలేదని దేశంలో 20 బిజెపి పాలిత రాష్ట్రాల్లో నిర్దిష్ట సమయంలో స్థానిక ఎన్నికలు జరుగుతున్నాయని తెలంగాణలో మాత్రం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పూర్తి అయిన ఎన్నికలు నిర్వహించట్లేదని ఎద్దేవా చేశారు. సర్పంచుల సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షులు మెంటేపల్లి పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ... ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సారధ్యంలో డా.బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ఎస్సీ ఎస్టీ మైనార్టీ బడుగు బలహీన అణగారిన వర్గాల అభ్యున్నతికై స్వచ్ఛభారత్ బేటి బచావో బేటి పడావో సుకన్య సమృద్ధి యోజన కిసాన్ సమ్మాన్ నిధి ఆయుష్మాన్ భారత్ ప్రధానమంత్రి అన్న యోజన పీఎం గరీబ్ కళ్యాణ్ యోజన జన్ ధన్ అకౌంట్ స్టార్టప్ ఇండియా మేక్ ఇన్ ఇండియా ఆత్మ నిర్భర్ భారత్ జాతీయ ఉపాధి హామీ పథకం వైకుంఠధామాలు హరిత హారాలు గ్రామీణ సడక్ యోజన పీఎం ఆవాస్ యోజన ముద్ర యోజన విశ్వకర్మ యోజన ప్రధానమంత్రి ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ స్కీమ్ దీదిద్రోన్ యోజన వంటి వందలాది సంక్షేమ పథకాల అమలుతో గత పదేళ్ళలో 25 కోట్ల పేదలు బీదరికం నుంచి బయటపడ్డారని కరోనాతో అతలాకుతమైన ప్రపంచంలో అనేక దేశాల అధ్యక్షులు ప్రధాన మంత్రులు రాజీనామా చేశారని కానీ కరోనాకు ఎదురొడ్డి నిలిచి దేశీయంగా రెండు కరోనా వ్యాక్సిన్లు ఉత్పత్తితో 120 కోట్ల మందికి రెండు డోసుల ఉచిత వ్యాక్సిన్ మానవతా దృక్పథంతో ప్రపంచ దేశాలకు ఉచిత వ్యాక్సిన్ అందించాడని 2020 నుండి 2029 వరకు దేశంలోనే 80 కోట్ల మంది ప్రజలకు ఉచిత రేషన్ అందిస్తున్నారని కాంగ్రెస్ పార్టీకి రాజ్యాంగం అంటే గాంధీల కుటుంబమని బిజెపికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగమే సర్వోన్నతమైనదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి వనపర్తి మండల ఇన్చార్జి పెద్దిరాజు మెంటే పల్లి మాజీ సర్పంచులు బారయ్య రామకృష్ణ శక్తి కేంద్రం ఇంచార్జి తిరుమలయ్య బూత్ కమిటీ అధ్యక్షుడు అధ్యక్షులు మంద సోమన్న తిరుమలేష్ అంజి రాము పెద్ద ఎత్తున గ్రామంలోని మహిళలు రైతులు యువకులు పాల్గొన్నారు.

# రోడ్డు విస్తరణ పనులు.. 'శరవేగం'

➤ డ్రైనేజీ పనులు సాగుతూ, విద్యుత్ స్తంభాల మార్పిడి





**పెబ్బేరు, జనవరి 22, (జనంసాక్షి):** పెబ్బేరు వనపర్తి రోడ్డు విస్తరణ పనులు శరవేగంగా సాగుతున్నాయి. సుభాష్ కూడలి నుండి వనపర్తి రోడ్డు పిజెపి కెనాల్ వరకు రోడ్డు విస్తరణ పనులు అటు ఇటు 40 కలిపి 80 ఫీట్లకు వెడల్పు పనులు కొనసాగుతున్నాయి. అందులో ప్రధానంగా విద్యుత్ స్తంభాల మార్పిడి యుద్ధ ప్రతిపాదికన నిర్వహిస్తున్నారు. మరో పక్క డ్రైనేజీ పనులు, రోడ్డు వెడల్పు కార్యక్రమాన్ని నాయకులు దగ్గరుండి నిర్వహిస్తున్నారు. శ్రీ శ్రీ చౌడేశ్వరి దేవి ఉత్సవాలు ఈనెల 27 నుండే ప్రారంభం అవుతుండగా ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా పనులు చకచకా నిర్వహిస్తున్నారు. టఫ్ఐడిసి స్కీమ్ ద్వారా రోడ్డు నిర్మాణ పనులకు రెండు కోట్ల 80 లక్షలు గత ప్రభుత్వంలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మంజూరు చేశారు. టెండర్లు నిర్వహించినప్పటికీ ఎన్నికలు సమీపించడంతో నిధులు విడుదల కాలేదు . దీంతో రాజకీయ రంగు పులుముకుందని ప్రస్తుత మున్సిపల్ చైర్మన్ పాలకమండలి ఆధ్వర్యంలో రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. ఇటీవల ఎమ్మెల్యే మెగా రెడ్డి జోక్యంతో నిధుల విడుదల చేశారు. విద్యుత్ స్తంభాల మార్పిడికి 25 లక్షలు మంజూరు చేశారు. రోడ్డు విస్తరణ పనుల్లో జాప్యం చేయొద్దని ఎమ్మెల్యే మెగా రెడ్డి ఆదేశించడంతో కాంగ్రెస్ పార్టీ స్థానిక నాయకులు కొంతం దయాకర్ రెడ్డి, సత్యనారాయణలు కాంట్రాక్ట్ పనులను దక్కించుకొని బాధ్యతగా నిర్వహిస్తున్నారు. ప్రజల్లో ఇబ్బందులు లేకుండా పనులను బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ కమిషనర్ గణేష్ బాబు, పరిశీలించారు. ఎట్టకేలకు రోడ్డు విస్తరణ పనులు మోక్షం లభించడంతో పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. చేస్తున్న పనుల్లో నాణ్యత పరిణామాలను పాటించాలని పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు.

# అంతాయిపల్లిలో గ్రామ సభ



**ఖిల్లా ఘనపురం, 22 జనవరి, (జనంసాక్షి):** ఖిల్లా ఘనపురం మండల పరిధిలోని అంతాయిపల్లి గ్రామంలో బుధవారం స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో కార్యదర్శి జయమ్మ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా పాలన గ్రామ సభ సమావేశం గ్రామస్థుల సమక్షంలో నిర్వహించడం జరిగింది. గ్రామ సభలొ కార్యదర్శి జయమ్మ మాట్లాడుతూ, ప్రభుత్వం పేద ప్రజలకు ప్రవేశపెడుతున్న పథకాలను లబ్ధిదారులకు అందించటానికి రాష్ట్ర వ్యాప్తంగా చేపడుతున్న ప్రజాపాలన గ్రామ సభలు జరుగుతున్నాయి అని అంతాయిపల్లి గ్రామంలో నలుగు గ్యారంటీల పథకాల కోసం లబ్ది దారుల జాబితా ప్రజాపాలనలో గతం దరఖాస్తు చేసుకున్న రైతు భరోసా ఇందిరమ్మ ఇండ్లు ఇందిరమ్మ అక్షయ భరోసా కొత్త రేషన్ కార్డులు వివరాలు తెలపడం జరుగుతుంది అని ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న వారి పేర్లు ఈ జాబితాలో లేనట్లు అయితే ప్రజా పాలన గ్రామ సభలో దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ మల్లికార్జున్, కార్యదర్శి జయమ్మ, మాజీ సర్పంచ్ మాసయ్య గౌడ్, అరుణ, పులేందర్, రంజిత్ రెడ్డి, గ్రామస్థులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించాలి

➤ మున్సిపల్ చైర్మన్ అపర్ణ శివరాజ్ పాటిల్



**సదాశివపేట, జనవరి 22, (జనంసాక్షి):** రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఆరు సంక్షేమ పథకాలు బరువు అందరికీ అందించాలని మున్సిపల్ చైర్పర్సన్ అపర్ణ శివరాజ్ పాటిల్ అన్నారు. బుధవారం పట్టణంలోని 26వ వార్డ్ బసవేశ్వర మందిరం ఆవరణలో నిర్వహించిన ప్రజా పాలన వార్డు సభలో మున్సిపల్ చైర్మన్ అపర్ణ శివరాజ్ పాటిల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ అపర్ణ శివరాజ్ పాటిల్ మాట్లాడుతూ కొత్త రేషన్ కార్డుల కోసం, ఇందిరమ్మ ఇళ్ల కోసం లబ్ధిదారులు దరఖాస్తు చేసుకోవాలని, మున్సిపల్ అధికారులు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఉమా, నాయకులు గందిగ రాజు, గౌస్ మున్సిపల్ అధికారులు, వార్డ్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత న్యాయ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

➤ వనపర్తి జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎంఆర్. సునీత



**వనపర్తి బ్యూరో, జనవరి 22, (జనంసాక్షి):** న్యాయస్థానాలలో అమలవుతున్న ఉచిత న్యాయ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎంఆర్ సునీత తెలిపారు. వనపర్తిలో బాలల న్యాయస్థానంలో (ఉచిత న్యాయ సేవల విభాగం) లీగల్ ఎయిడ్ క్లినిక్‌ను ప్రారంభించి మాట్లాడారు. బాలల న్యాయస్థానంలో ప్రత్యేకంగా మైనర్ పిల్లల కోసం ఉచిత న్యాయ సేవలను అందించేందుకు ప్రత్యేక కేంద్రాన్ని ఏర్పాటు చేశామని వివరించారు. వనపర్తిలో ప్రతి బుధవారం బాలల న్యాయస్థానం కొనసాగిస్తున్నట్లు వివరించారు. బాలల న్యాయస్థానం న్యాయమూర్తిగా వై జానకి, సభ్యురాలుగా గిరిజా ప్రీతి రాజేశ్వర్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా, పానల్ అడ్వకేట్ దేగల కృష్ణయ్య, శ్రీనివాస్ రెడ్డి, మదిలేట్టి పానల్ లీగల్ వాలంటరీస్‌గా వ్యవహరిస్తారు. ఎన్ బాల నాగయ్య చీఫ్ లీగల్ డిఫెన్స్ కౌన్సిల్, కే ప్రవీణ్ కుమార్ అడ్వకేట్ తదితరులు పాల్గొన్నారు.

# పశుగ్రాసాన్ని గుర్తు తెలియని వ్యక్తులు నిప్పంటించారు



**కొత్తపల్లి మండలం, జనవరి 22, (జనంసాక్షి):** కొత్తపల్లి మండల పరిధిలోని బోజ్య నాయక్ తాండా సమీపంలోని బునీడ్ ఇంజమూర్ ప్రధాన రోడ్డులో గుర్తుతెలియని వ్యక్తులు పశు గ్రాసాన్ని తగులబెట్టారు. ఈ సంఘటనా పై స్థానిక మద్దూరు పోలీసులు అక్కడికి చేరుకొని పంచనామా నిర్వహిస్తున్నారు.

# సంక్షేమ ఫలాలు పొందండి

➤ గ్రామ అభివృద్ధికి తోడ్పడండి



**చిన్నశంకరంపేట, జనవరి 22, (జనంసాక్షి):** రెండవ రోజు ప్రజా పాలన గ్రామసభలు ప్రశాంతంగా ముగిసాయి. బుధవారం కొర్విపల్లి, శేరిపల్లి, మిర్జాపల్లి, అంబాజీపేట, సూరారం, శాలిపేట, కొరివిపల్లి, గవ్వలపల్లి, మడూర్, ఖాజాపూర్, వెంకటరావుపల్లి, దరిపల్లి, కామారం, గ్రామాలలో ప్రజాపాలన గ్రామసభలు ప్రత్యేక అధికారుల అధ్యక్షతన జరిగాయి. గ్రామాలలో గ్రామ సభల ద్వారా పథకాలు పొందాలని, స్పెషల్ ఆఫీసర్ ప్రదీప్ రెడ్డి, ప్రజలకు సూచించారు. శేరిపల్లి గ్రామ సభలో స్పెషల్ ఆఫీసర్ షేక్ సయ్యద్ ఆధ్వర్యంలో గ్రామసభ జరగగా ఈ గ్రామ సభలో రైతు భరోసా ఇందిరమ్మ ఇల్లు ఆహార భద్రత రేషన్ కార్డులు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలకు లబ్ధిదారులు అప్లికేషన్లు పెట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి పోతరాజు మనోజ్ కుమార్, బోయిని ప్రభాకర్, అగ్రికల్చర్ ఆఫీసర్ దివ్య సెక్రెటరీ నాగరాజు ఇంద్రమ్మ గ్రామ కమిటీ సభ్యులు బాలాజీ గజ్వేల్ చంద్రగల శ్రీరామ్ ఎలకల నవీన్, మాజీ సర్పంచ్ చెప్పాల మల్లేశం, మాజీ సర్పంచ్ తాళ్ల పెద్ద కృష్ణ గౌడ్, జమాల్పూర్ రమేష్, గజివెల్లి లక్ష్మీనరసింహులు, బండారి రమేష్, బోయిని రమేష్ రాంచందర్, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందజేత



**చిన్నశంకరంపేట, జనవరి 22, (జనంసాక్షి):** మండల కేంద్రంలో అనారోగ్యంతో మృతి చెందిన చిన్నారి మ్యాకల మానస కుటుంబానికి డాక్టర్ శ్రీధర్ ఐదు వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. మానస కుటుంబానికి ధైర్యం చెప్పి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నరేష్ గౌడ్ హరీష్ పొలంపల్లి శ్రీను పాల్గొన్నారు.

# గ్రంథాలయంకు భవనం పరిశీలన



**చిలప్ చేడ్, జనవరి 22, (జనంసాక్షి):** మండలంలో గ్రంథాల ఏర్పాటు కోసం బిల్లింగ్ పరిశీలించిన జిల్లా గ్రంథాలయ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి మండల కేద్రమైన చిలప్ చేడ్ గ్రామపంచాయతీ బిల్డింగ్ హాలులో గ్రంథాలయం ఏర్పాటు చేయాలని ఆదేశించారు. త్వరలోనే కొత్త బిల్డింగును కూడా సాంక్షన్ చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ కార్యదర్శి వంశీకృష్ణ, ఎంఈఓ విట్టల్‌సార్, నర్సాపూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సావిత్రి, చిరంజీవి, అడ్వకేట్ అనిల్, కొన్నాళ్ళ సుధాకర్, పాల్గొన్నారు.

# క్యాట్ ఫలితాలలో శ్రీ చైతన్య విద్యార్థుల ప్రతిభ

➢ ప్రిన్సిపాల్ మల్లేశం



**సంగారెడ్డి ప్రతినిధి, జనవరి 22, (జనంసాక్షి):** సంగారెడ్డి పట్టరాం విద్యానగర్ కాలనీలో గల శ్రీ చైతన్య పాఠశాలకి చెందిన 25 మంది విద్యార్థుల క్యాట్ లెవెల్-2కి ఎంపికైనారు. ఇందులో నాలుగురు విద్యార్థులు మీనాక్షి, శ్రీ ప్రణవి, లోకేష్, అదిత్రి రూ. 1000 చొప్పున క్యాష్ అవార్డ్ పొందారు. ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపాల్ డి. మల్లేశం మాట్లాడుతూ ఈ విజయాలు సాధించడానికి టెక్నో, సిబ్యాచ్ ప్రోగ్రామ్-లు అబ్జెక్టివ్ డిస్టు కారనం అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ శ్రీధర్, డైరెక్టర్ ఈథర్ శ్రీవిద్య, ఎ.జీ ఎం. వెంకట్, కోఆర్డినేటర్ స్వామి, అకాడమిక్ డీన్ మహేష్ చారు, సి ఇన్చార్జి స్వేత్ర, ఒలంపియాడ్ ఇంచార్జి మానస ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పల్లకి సేవ ఊరేగింపులో రేజింతల్ రామ భక్తులు



**న్యాల్‌కల్, జనవరి 22, (జనంసాక్షి):** శ్రీరాముడి జన్మస్థలం అయోధ్యలో శ్రీ రాముడి భవ్య మందిర నిర్మాణం పూర్తిచేసుకుని ఏడాది పూర్తి అయిన సందర్భంగా మండలంలోని రేజింతల్ గ్రామానికి చెందిన రామ భక్తులు శ్రీరాముని పల్లకి సేవతో ఘనంగా ఊరేగింపు నిర్వహించారు. బుధవారం గ్రామానికి చెందిన రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ సేవకులు, మహిళలు, వృద్ధులు, యువకులు, అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ హనుమాన్ దేవాలయము నుండి గ్రామంలోని ప్రధాన వీధుల గుండా శ్రీరాముని పల్లకిసేవ ఊరేగింపు చేపట్టారు. భక్తులు దారి పొడవునా ఆట, పాటలు, భజనలతో ఆడి పాడారు. కార్యక్రమంలో గ్రామానికి చెందిన భక్తులు విష్ణు, శేఖర్, మనోహర్, శివ కుమార్, జయపాల్‌తో పాటు మహిళలు, యువకులు పాల్గొన్నారు.

# గ్రామసభలలో దురుసుగా ప్రవర్తిస్తున్న అధికారులు

➢ నిదర్శనం చిలప్ చేడ్ ఎంపిఓ శరత్ కుమార్ రెడ్డి

➢ స్థానిక ఎమ్మెల్యే ఎంపీలకు మీరే చెప్పుకోవాలి.ఎంపిఓ



**చిలప్ చేడ్, జనవరి 22, (జనంసాక్షి):** ప్రభుత్వ పథకాల కోరకు లబ్ధిదారుల ఎంపిక కోసం రాష్ట్ర ప్రభుత్వం గ్రామ సభలు నిర్వహిస్తుండగా ఇదే గ్రామ సభలో ప్రభుత్వ అధికారులు దురుసుగా ప్రవర్తిస్తున్న తీరును ప్రజలు తిరస్కరిస్తున్నారు. చిలప్ చేడ్ మండలంలోని రాందాస్ గుడా గ్రామంలో ఏర్పాటు చేసిన గ్రామ సభలో మండల ఎంపిఓ శరత్ కుమార్ రెడ్డి తీరును తప్పు భట్టిన గ్రామ ప్రజలు గతంలో నిర్వహించిన ప్రజా పాలనలో రేషన్ కార్డుల కొరకు గ్రామ ప్రజలు 80 దరఖాస్తులు చేసుకోగా నేటి గ్రామ సభలో రేషన్ కార్డులకు ఎంపికైన లబ్ధిదారుల లిస్టును ప్రభుత్వం ఇచ్చిన లిస్టులో 16 మంది లబ్ధిదారులు ఎంపికైనట్టు చదివి వినిపియ్యగా అధికారిని ప్రజలు మిగతా రేషన్ కార్డుల అప్లికేషన్లు ఏమైనవి అని నిలదీయగా ప్రజలపై దురుసుగా మాట్లాడిన స్థానిక ఎంపీఓ ప్రజల అభిప్రాయాన్ని అగౌర పరుస్తూ స్థానిక ఎమ్మెల్యే కైనా ఎంపికైన మీరే తెలియజేసుకోవాలని మాట్లాడి గ్రామసభ నుండి వెళ్లిపోయారు. మండల ఎంపీఓ శరత్ కుమార్ రెడ్డి తీరుపై అసంతృప్తి చెందిన ప్రజలు స్థానిక ఎంపీడీవోకు గ్రామసభలో దురుసుగా ప్రవర్తిం చిన అధికారి తీరును మార్చుకోవాలని తమ ద్వారా వారికి తెలియజే యాలని తమరికి తెలియజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ అంకం యాదగిరి వెంకట్ రెడ్డి, బాబురావు యాదగిరి, ఉన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ అభివృద్ధికి ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారు



**తూప్రాన్, జనవరి 22, (జనంసాక్షి):** కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డిలు తెలిపారు. శివంపేట పిఎసిఎస్ చైర్మన్ చింతల వెంకటరామ్ రెడ్డి ఆధ్వర్యంలో పోతులబొగుడ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీకి చెందిన ముఖ్య ముఖ్య నాయకులు శర్మయ్య, విశ్వనాథం, కుమ్మరి నర్సింలు, బిక్షపతి, పందుల సత్యనారాయణ, పందుల వెంకటేశం, సత్యనారాయణ గౌడ్, కొలిచేల్వ యాదగిరి, 30 మంది ముఖ్య నాయకులు బిఆర్ఎస్ పార్టీని విడి కాంగ్రెస్ పార్టీలోకి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పారీటలో చేరారు. ఈ కార్యక్రమంలో మాధవరెడ్డి, పోతులబోగుడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మంద ప్రవీణ్ సివిఆర్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# కేతకీలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు



**ఝరాసంగం, జనవరి 22, (జనంసాక్షి):** దక్షిణ కాశీగా ప్రసిద్ధి గాంచిన శ్రీకేతకీ సంగమేశ్వర స్వామి ఆలయంలో బుధవారం నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావులు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకులు వేదామంత్రోచ్చారణలు, మంగళ వాయిద్యాల మధ్య పూర్ణా కుంభంతో స్వాగతం పలికారు. వారిచే ఆలయ అర్చకులు స్వామివారికి ప్రత్యేక పూజలు చేయించారు. ఆలయ అర్చకులు శాలువ, పూల మాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ శివ కుమార్, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



# అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు

➢ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**నర్సాపూర్, జనవరి 22, (జనంసాక్షి):** అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. బుధవారం నర్సాపూర్ మున్సిపాలిటీలోని 6వార్డులో ప్రజా పాలన వార్డు సభ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న నాలుగు సంక్షేమ పథాకలకు జనవరి 26న ప్రారంభించుకోవడం శుభపరిణామంగా పేర్కొన్నారు వ్యవసాయ యోగ్యం గల భూములకు రైతు భరోసా అందించడం జరుగుతుందని, అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందించాలని ప్రభుత్వ దృఢ నిశ్చయంతో ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ అశోక్ గౌడ్, వైస్ చైర్మన్ నయీముద్దీన్, సంబంధిత ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామస్తుల ఆందోళన మధ్య ప్రజాపాలన గ్రామసభలు



**నంగునూరు, జనవరి 22, (జనంసాక్షి):** నంగునూరు మండలంలోని ఘనపూర్, రాజగోపాల్ పేట, సిద్దన్నపేట, వెంకటాపూర్ పలు గ్రామాల్లో తెలంగాణ ప్రభుత్వం ప్రతి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇల్లు రైతు భరోసా,రేషన్ కార్డు లు ఆత్మీయ ఇందిరమ్మ భరోసా, ఇందిరమ్మ ఇల్లు పలు స్కీములకు సంబంధించి లబ్ధిదారుల ఎంపిక విషయంలో గ్రామసభలు ఏర్పాటుచేసి లబ్ధిదారుల లిస్టును గ్రామ సభలో చదవడం జరిగింది. ఘనపూర్ వెంకటాపూర్ గ్రామాల్లో జిల్లా పంచాయతీ అధికారి దేవకీదేవి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ పలు సంక్షేమ పథకాల్లో అర్హులయ్యుండి పేరు లిస్టులో పేరు రానివారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వాళ్ల దరఖాస్తు చేసుకోవాలని అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందు తయాని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీరాజ్ అధికారి దేవకి దేవి, ఎమ్మార్వో సరిత, ఎంపీడీవో లక్ష్మప్ప, కాంగ్రెస్ నాయకులు యాదగిరి, శంకర్, మాజీ సర్పంచులు ఎంపీటీసీలు ప్రజాప్రతినిధులు గ్రామ ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఎంపీ ఓ సత్యనారాయణ, సుపరింటెంట్ ప్రభాకర్ రావు, వ్యవసాయ అధికారి గీత పంచాయతీ సెక్రెటరీ ఏఈవోలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌కు రాంరాం కాంగ్రెస్‌లోకి చేరికలు షురూ



**శివ్వంపేట, జనవరి 22, (జనంసాక్షి):** మండల పరిధిలోని పోతులబోగూడ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీకి చెందిన ముఖ్య నాయకులు బోనకుల శరభయ్య, విశ్వనాథం, కుమ్మరి నర్సింలు, భిక్షపతి, పందుల సత్యనారాయణ, పందుల వెంకటేశం, సత్యనారాయణ గౌడ్, కొలిచేల్వ యాదగిరిలతోపాటు 30 మందికీ పైగానే ఆ పార్టీ ముఖ్య నాయకులు, బిఆర్ఎస్ పార్టీనీ విడి శివ్వంపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ చింతల వెంకట్ రాంరెడ్డి ఆధ్వర్యంలో వారందరూ బుధవారం కాంగ్రెస్ పార్టీలోకి చేరడం జరిగింది. టిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్‌లోకి చేరిన వారందరికీ నర్సాపూర్‌లోని తన క్యాంప్ కార్యాలయంలో టిపిపిసి ప్రధాన కార్యదర్శి, నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి, నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్‌లు వారికీ కాంగ్రెస్ కండువాలు కప్పి, సాదారంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మాధవరెడ్డి, లక్ష్మారెడ్డి, పోతులబోగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మంద ప్రవీణ్‌లతోపాటు సీవీఆర్ యూత్ సభ్యులు తదితరులు పెద్ద సంఖ్యలో ఉన్నారు.

# రాజ్యాంగబద్ధ పాలన నరేంద్ర మోడీతోనే సాధ్యం

➢ జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి అక్కల రామన్ గౌడ్



**వనపర్తి క్రైమ్, జనవరి 22, (జనంసాక్షి):** రాజ్యాంగబద్ధ పాలన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ తోనే సాధ్యమని, జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి అక్కల రామన్ గౌడ్ అన్నారు. బుధవారం వనపర్తి మున్సిపాలిటీ పరిధిలోని 4వ వార్డు నర్సింగయ్య పల్లి ఎస్సీ కాలనీలో బీజేపీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి అక్కల రామన్ గౌడ్.వనపర్తి పట్టణ అధ్యక్షులు రాజశేఖర్ గౌడ్ పులామాల సమర్పించారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కల రామన్ గౌడ్ మాట్లాడుతూ ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశానికి రాజ్యాంగాన్ని అందించిన రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్ అంబేద్కర్ అని, కాంగ్రెస్ ప్రభుత్వం అంబేద్కర్‌కు భారతరత్న ఇవ్వలేదని బిజెపి మద్దతుతో జనతా ప్రభుత్వంలో బి.ఆర్ అంబేద్కర్‌కి భారతరత్న ఇచ్చారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ రామన్ గౌడ్, పట్టణ అధ్యక్షులు రాజశేఖర్ గౌడ్, బస్తీ బాట కార్యక్రమం వార్డు ఇంచార్జ్ పట్టణ ప్రధాన కార్యదర్శి సుగూరు రాములు, పట్టణ ప్రధాన కార్యదర్శి దంతోజు నవీన్, పట్టణ యువమోర్చా అధ్యక్షులు రాజు, సీనియర్ నాయకులు కొండన్న, పట్టణ కార్యదర్శి శివ, కార్యకర్తలు ఎం నరసింహ, ఎం రాజ్ కుమార్, జి సాయికుమార్, ఆంజనేయులు, జి విక్రం, జి వెంకటేష్, పవన్ జి, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వైద్య సదుపాయాలు మెరుగుపరచాలని ఆరోగ్య శాఖ మంత్రికి సిపిఎం వినతి



**మఖ్తల్, జనవరి 22, (జనంసాక్షి):** మక్తల్ నియోజకవర్గ కేంద్రంలో అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా డయాలసిస్ సెంటర్‌ను ప్రారంభించేందుకు వచ్చిన తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రికి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ జిల్లాలో వైద్య సదుపాయాలు కల్పించాలని, జిల్లా కేంద్రంలో సీటీజి స్కాన్ 2డీజి ఈఈసీఒ సదుపాయం కల్పించాలని అన్నారు. అలాగే జిల్లా కేంద్రంలో కార్డియే డాక్టర్ల నియామకం, మున్సిపల్ కేంద్రాలలో తగినన్ని అర్బన్ హెల్త్ సెంటర్లో ఏర్పాటు, ప్రతి పరిధిలో ప్రాథమిక పరీక్షలకు ల్యాబ్ సదుపాయం కల్పించాలన్నారు. మున్సిపల్ కేంద్రాల్లో ఈసీజీ, ఎక్స్, సరే సదుపాయంతో పాటు ఆర్తో డాక్టర్ ఫిజిషియన్ డాక్టర్లను నియమించాలి. గ్రామాలలో ఆశా పోస్టులను భర్తీ చేయాలి. విధుల్లో మరణచిన ఆశలకు ఐదు లక్షలు ఎక్స్ గ్రేస్ య చెల్లించాలి. ఆ పోస్టులను వారి వారసులకు ఇవ్వాలని తదితర డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం బృందం సిపిఎం జిల్లా కార్యదర్శి జి వెంకట్రాంరెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆంజనేయులు, సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సిఆర్ గోవింద్ రాజ్ పాల్గొన్నారు.

# ప్రజాపాలనలో అందరికి లబ్ది చేకూరుతుంది

➢ గ్రామసభలలో... మండల కాంగ్రెస్ నాయకులు



**శ్రీరంగాపూర్, జనవరి 22, (జనంసాక్షి):** శ్రీ రంగాపూర్ మండల పరిధిలోని వెంకటాపూర్ మరియు నాగరాల గ్రామాలలోప్రభుత్వ అధికారులు నిర్వహించిన గ్రామసభలలో పాల్గొన్న శ్రీ రంగాపూర్ మండల కాంగ్రెస్ నాయకులు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లా డుతూ జనవరి 26 వ తారీకు నాడు అమలు చేయబోయే ఈ నాలుగు పథకాలు 1) ఇంది రమ్మ ఇల్లు, 2) రైతు భరోసా, 3) కొత్త రేషన్ కార్డులు, 4) ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథ కాల గురించినిజమైన అర్హులను గుర్తిస్తారని, అన్నారు. ఇట్టి కార్యక్రమాలకు ముఖ్య అతిథు లుగా శ్రీ రంగాపూర్ మండల తహసీల్దార్ మురళీధర్ గౌడ్ మండల ఎంపీడీఓ రవి నారా యణ, డి డబ్ల్యు ఓసుధారాణి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు రాజేంద్ర ప్రసాద్ యాదవ్ మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ హరిరాజు, మండల కాంగ్రెస్ నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి, మండల ఎస్సీ ప్రధాన కార్యదర్శి ఆశన్న పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమంలో శ్రీ రంగాపూర్ తహసీల్దార్ మురళీధర్ గౌడ్, ఎంపీడీఓ రవి నారాయణ, డిడబ్ల్యూఓ స్పెషల్ ఆఫీసర్ సుధారాణి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు రాజేంద్ర ప్రసాద్ యాదవ్మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ హరి రాజు మండల కాంగ్రెస్ నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి, మండల ఎస్సి సెల్ ఉపాధ్యక్షులు కురుమన్న మండల ఎస్సి సెల్ ప్రధాన కార్యదర్శి ఆశన్న, మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బిసి పొలిటికల్ జెఎసి శ్రీరంగాపూర్ మండల అధ్యక్షునిగా గౌనికాడి నాగరాజ యాదవ్



**శ్రీరంగాపూర్, జనవరి 22, (జనంసాక్షి):** బిసి పొలిటికల్ జెఎసి శ్రీరంగపూర్ మండల అధ్యక్షునిగా తాటిపాముల గ్రామానికి చెందిన గౌనికాడి నాగరాజు యాదవ్ గారిని నియమిస్తూ రాష్ట్ర చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు.ఈమేరకు బుదవారం రాచాల చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా నాగరాజు యాదవ్ మాట్లాడుతూ బీసీలను చైతన్యం చేసి బీసీల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తూ, బీసీల రాజ్యాధికారం కోసం పాటు పడతానన్నారు.త్వరలో అన్ని గ్రామ కమిటీలు వేసి రాబోవు పంచాయతీ స్థానిక సంస్థల ఎన్నికలకు అభ్యర్థులను సిద్ధం చేస్తామని తెలిపారు.నాపై నమ్మకముంచి మండల బాధ్యత అప్పజెప్పిన స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ జిల్లా అధ్యక్షుడు వనం తిరుపతయ్య యాదవ్ ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# బాలికల రక్షణకై ప్రభుత్వం కట్టుబడి ఉంది



**మల్దకల్, జనవరి 22, (జనంసాక్షి):** భరోసా సెంటర్ గద్వాల వారు బుధవారం మల్దకల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాలికల రక్షణకై ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు వారి రక్షణకై ఏర్పాటు చేయబడిన వివిధ చట్టాల గురించి విద్యార్థినులకు తెలియజేశారు. బాలికలు లైంగిక వేధింపులకు గురి కాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలను విపులముగా వివరించారు. పోక్సో చట్టం గురించి పూర్తిగా వివరించారు. 1098,108 టోల్ ఫ్రీలను ఉపయోగించి రక్షణ పొందవచ్చని వారు తెలియచేసారు.ఈ కార్యక్రమములో భరోసా కేంద్ర అధికారులు శిరీష, శ్వేత, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేష్, ఉపాద్యాయులు, ఉపాధ్యాయినీలు పాల్గొన్నారు.

# పత్రికా రంగంలో ప్రభంజనం సృష్టిస్తోన్న "జనంసాక్షి"



**హుస్నాబాద్, జనవరి 22, (జనంసాక్షి):** పత్రికా రంగంలో జనంసాక్షి దినపత్రిక ప్రభంజనం సృష్టిస్తోందని సిద్దిపేట గ్రంథాలయ సంస్థ చైర్మన్ కేడం లింగమూర్తి అన్నారు. ఈ సందర్భంగా బుధవారం హుస్నాబాద్ పట్టణంలో జనంసాక్షి క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి తెలియజేస్తూ పరిష్కారానికి జనంసాక్షి యాజమాన్యం, సిబ్బంది, జర్నలిస్టులు చేస్తున్న కృషి అభినందనీయం అని కొనియాడారు. నేటి సమాజంలో పత్రికల పాత్ర చాలా కీలకమని, పత్రికల్లో పని చేసే జర్నలిస్టులకు పత్రికలకు స్వేచ్ఛ ఉండాలని అన్నారు.ఎవరికి భయపడకుండా నిర్భయంగా వార్తలు రాసి నిజా నిజాలను నిగ్గు తేర్చాల్సిన అవసరం పాత్రికేయులపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ చిత్తారి పద్మ, కాంగ్రెస్ నాయకులు మంజుల రెడ్డి, వెన్న రాజు, బూరుగు కృష్ణ స్వామి, చిత్తారి రవి, కొండ శ్రీనివాస్, రవీందర్, జనంసాక్షి రిపోర్టర్ వేణు ఉన్నారు.

# జోగిపేటలో ఓటరు అవగహన కార్యక్రమం



**జోగిపేట, జనవరి 22, (జనంసాక్షి):** ఈ నెల 25న జాతీయ ఓటరు దినోత్సవం పురస్కరించుకొని జోగిపేటలో కళాకారుల ఆధ్వర్యంలో ఓటరు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. బస్టాండ్, క్లాక్ టవర్ ప్రాంతాల్లో ప్రత్యేకంగా అలంకరించిన హహనంలో కళాకారులు ఆట, పాటలతో అవగాహన కల్పించారు. ఇందులో అందోలు తాసి ల్దార్ విష్ణు సాగర్ మాట్లాడుతూ 18 సంవత్సరాల నుండిన ప్రతి యువతి యువకులు ఓటర్ నమోదు చేసుకోవాలన్నారు, ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. అలాగే ఈనెల 25న జాతీయ ఓటర్ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. తహశీల్దార్ విష్ణు సాగర్, ఎలక్షన్ డిప్యూటీ తహశీల్దార్ చంద్రశేఖర్, కళాకారులు కొమ్ములు శేఖర్ గౌడ్, నేనవాత్ మదన్ సింగ్, నేనవాత్ రవీందర్, నల్లవాగుల శశిప్రియ, ధరవాత్ రాజు, చామంతి ఆగమయ్య, మామిడి సాయిలు పాల్గొన్నారు.

# హెల్పింగ్ హ్యాండ్స్‌చారిటబుల్ ట్రస్ట్ మెటీరియల్ పంపిణీ



**మల్దకల్, జనవరి 22, (జనంసాక్షి):** మండల పరిధిలోని బిజ్వారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారము జిహెచ్ ఎం గౌని మహేష్ కుమార్ అధ్యక్షతన వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ట్రస్ట్ వ్యవస్థాపకులు మాట్లాడుతూ నియోజకవర్గంలోని అన్ని ఉన్నత పాఠశాలలో చదువుకునే పదో తరగతి విద్యార్థులకు మా ట్రస్ట్ తరఫున ఉచితంగా మెటీరియల్‌ను తయారు చేసి అందజేశారు. ఇక ముందు కూడా పేద విద్యార్థులకు మాస్ ట్రస్ట్ తరఫున సహాయ సహకారం అందిస్తామని తెలియజేశారు. జిహెచ్ఎం మహేష్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థల కోసం నాణ్యమైన మెటీరియల్‌ను ఎంతో ఖర్చుతో తాయారు చేసి ప్రతి గ్రామానికి తిరిగి ప్రతి విద్యార్థికి అందజేయడం చాల అభినందించాల్సిన విషయం అని తెలిపారు. ఈ మెటీరియల్ పంపిణీ కార్యక్రమంలో ట్రస్ట్ వ్యవస్థాపకులు సీమల రత్నసింహా రెడ్డి, కృష్ణవర్ధన్ రెడ్డి, వెంకటేష్, కమ్మరి విష్ణు, గోవిందు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## గద్దెను ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి



**చేర్యాల, జనవరి 22, (జనంసాక్షి):** చేర్యాల మండలంలోని ముస్త్యాల గ్రామంలో ముందస్తుగా గణతంత్ర దినోత్సవ సందర్భంగా ప్రభుత్వ పాఠశాల ప్రహరీ గోడ పక్కన నిర్మించిన గద్దెను కొంతమంది కావాలనే ధ్వంసం చేశారని పలువురు గ్రామ యువకులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ.. జాతీయ జెండాను భారతదేశంలో ప్రతి పౌరుడు ఎగర వేసుకునేందుకు రాజ్యాంగంలో హక్కులు ఉన్నాయని, జాతీయ జెండాను ఎగరవేసే జెండా గద్దెను ధ్వంసం చేసి రాజ్యాంగ హక్కులను కాల రాసిన దుండగులను కఠినంగా శిక్షించాలని స్థానిక చేర్యాల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు ఓ ప్రకటనలో తెలిపారు.

## నేడు ఎమ్మెల్యే తూడి మెగారెడ్డి రాక



**పెబ్బేరు, జనవరి 22, (జనంసాక్షి):** ప్రభుత్వం నిర్వహిస్తున్న గ్రామసభలను పరిశీలించడానికి స్థానిక శాసనసభ్యులు తూడిమెగారెడ్డి పెబ్బేరు మండలంలో గురువారంపర్యటిస్తారని తాసిల్దార్ తెలిపారు. మండల పరిధిలోని యాపర్ల పెంచికలపాడు గ్రామాలలో పథకాల ప్రయోజనాలను వివరిస్తారన్నారు

## గ్రామ సభలో అదనపు కలెక్టర్ మాధురి



**ఝరాసంగం, జనవరి 22, (జనంసాక్షి):** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ మాధురి, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ మనోజ్‌లు అన్నారు. బుధవారం మండల పరిధిలోని పోట్‌పల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన గ్రామ సభలో వారు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ గ్రామంలోని లబ్ధి దారులు అధైర్య పడవద్దన్నారు. లిస్ట్‌లో పేర్లు లేని వారు తప్పని సరిగా ధరాఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమం నిరంతరం కొన సాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ తిరుమల రావు, ఎంపిడివో సుధాకర్, ఆర్ఐ రామారావు, ఎపివో రాజ్ కుమార్, పాల్గొన్నారు.

## ప్రజా పాలన గ్రామసభలో పాల్గొననున్న వనపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే



**శ్రీరంగాపూర్, జనవరి 22, (జనంసాక్షి):** ఉమ్మడి మండలాల్లో పెబ్బేరు శ్రీరంగాపురం మండల ప్రజాపాలనలో భాగంగా మూడవ రోజు వివిధ గ్రామసభలలో పాల్గొననున్న వనపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే తుడిమేగా రెడ్డి మధ్యాహ్నం 2:30 శ్రీరంగాపురం మండలం శేర్ పల్లి గ్రామంలో నిర్వహించే ప్రజా పాలన గ్రామ సభలో పాల్గొంటారు. మధ్యాహ్నం 3:30 గంటలకు పెబ్బేరు మండలం పెంచికలపాడు గ్రామంలో జరిగే గ్రామ సభలో పాల్గొంటారు ,4 :30 గంటలకు పెబ్బేరు మండలం యాపర్లలో గ్రామంలో జరిగే గ్రామ సభ కార్యక్రమంలో పాల్గొంటారు. కావున ఇట్టి కార్యక్రమంలో శ్రీరంగాపురం, పెబ్బేరు మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా విజ్ఞప్తి.

## నిరంజన్ షావలి దర్గా హుండీ లెక్కింపు

**అచ్చంపేట, జనవరి 22, (జనంసాక్షి):** మండల పరిధిలోని రంగాపూర్ గ్రామంలో ప్రతి ఏడాది 15 రోజులపాటు జరిగే నిరంజన్ షావలి దర్గా జాతర 5 రోజుల హుండి లెక్కింపు 3,80,390 రూపాయలు. దర్గా వకు బోర్డు, దర్గా కమిటీ. గ్రామ పెద్దల సమక్షంలో హుండీ లెక్కింపు జరిపామని కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ రఫీ తెలిపారు.

# ముదిరాజ్‌లను బీసీ-ఏ జాబితాలో చేర్చాలి

- స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక సీట్లివ్వాలి
- ఓటు బ్యాంకుగా మాత్రమే చూడొద్దు
- డాక్టర్ శివ ముదిరాజ్





**వనపర్తి, జనవరి 22, (జనంసాక్షి):** ఎలాంటి శాశ్వత కులవృత్తుల్లేక దుర్భర జీవితాలు గడుపుతున్న ముదిరాజ్‌లు ఆర్థిక వెనుకబాటు తనాన్ని అధిగమించాలంటే బీసీ-ఏ జాబితాలో చేర్చాలని వారిని డాక్టర్ శివ ముదిరాజ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని ముదిరాజ్ కులాల హక్కుల సాధన కొరకు వారిలో చైతన్యం కలిగించడానికి తెలంగాణ వ్యాప్తంగా చేపట్టిన బస్సు యాత్ర బుధవారం వనపర్తి జిల్లా కేంద్రానికి చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముదిరాజ్ ప్రజా చైతన్య బస్ యాత్ర 5వ రోజుకు చేరుకుందన్నారు. అన్ని పార్టీలు తమను ఓటు బ్యాంకుగా చూడడం మానుకోవాలని హితవు పలికారు. తరతరాలుగా నిరుపేదలుగానే ముదిరాజ్ కుటుంబాలు బతుకులు వెళ్ళదీస్తున్నారని, వారిని జాగృతం చేయడానికి నిర్వహిస్తున్న ఈ బస్సు యాత్రకు అపూర్వ స్పందన లభిస్తున్నదని వెల్లడించారు. వనపర్తి నియోజకవర్గంలో ఉన్న వివిధ మండలాలకు చెందిన ముదిరాజ్ నాయకులు వచ్చి యాత్ర సభ్యులకు సంఘీభావం తెలిపారు. స్వాగతం పలికిన ముదిరాజ్ ప్రముఖ నాయకులు జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మెన్ బొలమోని లక్ష్మయ్య, మాజీ మున్సిపల్ వైస్ చైర్మెన్, బీఆర్ఎస్ జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, బోలేమిని రాములు, పుట్ట బలరాజు, చంద్రమౌళి మాట్లడుతూ ముదిరాజుల యొక్క ప్రధాన డిమాండు బీసీ-డీ గ్రూపు నుంచి బీసీ-ఏలోకి మార్చకపోవడం పాలకుల బాధ్యతా రాహిత్యాన్ని సూచిస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. దాని వల్ల ప్రస్తుతం జరుగుతున్న ఆర్థిక నష్టాలను, సామాజిక, రాజకీయ వెనకబాటు తనం గురించి వివరిస్తూ, వాటిని గ రూపుమాపాలనే ఉద్దేశ్యంతో యాత్ర చేయడం అభినందనీయం అన్నారు. లక్ష్య సాధన కోసం యువ ముదిరాజుల తోడ్పాటు ఎంతో కీలకమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పండగ సాయన్న జయంతి, వర్ధంతి వేడుకలను అధికారికంగా నిర్వహించాలని కోరారు. రానున్న అన్ని స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీలన్నీ ముదిరాజ్‌లకు ఎక్కువ స్థానాలను కేటాయించాలని డిమాండ్ చేశారు. యాత్రకు సంఘీభావం తెలుపుతూ సహకరించిన కుల పెద్దలు, వివిధ పార్టీ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శివ ముదిరాజ్, బ్రహ్మం ముదిరాజ్, సాయికిరణ్, మహేష్ బాబు, దశరథం, మురళి, శ్రీనివాస్ ముదిరాజ్, రాగి వేణు, జానంపేట శ్రీను, జె.బి వెంకట్, శివ, రాజేష్, తెలుగు శివ, క్రిష్ణయ్య, లక్ష్మయ్య పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు పౌష్టికాహారం అందించాలి

- జిల్లా ఎంప్లామెంట్ అధికారిని ప్రియాంక



**గద్వాల నడిగడ్డ, జనవరి 22, (జనంసాక్షి):** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు పౌష్టిక ఆహారాన్ని అందించాలని జిల్లా ఎంప్లామెంట్ అధికారిని ప్రియాంక అన్నారు. బుధవారం కేటిదొడ్డి మండలం ఇర్కిచెడు గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను ఆమె ఆకస్మికంగా తనకి చేశారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న విద్య, మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించడం జరిగింది. పాఠశాలలో చదువుకుంటున్న 9,10వ తరగతి విద్యార్థులకు మోటివేషనల్ క్లాసులు, ప్రత్యేక కార్యాచరణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థులతో మాట్లాడుతూ 10వ తరగతిలో విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలంటే కచ్చితంగా పాంశాలకు క్రమం తప్పకుండా హాజరు కావాలన్నారు. పాఠశాలలో ఉపాధ్యాయులు చెప్పే పాఠాలను మనసుపెట్టి ఎప్పటికప్పుడు నేర్చుకుంటే ఒత్తిడికి గురి కాకుండా ప్రశాంతంగా విద్యను అభ్యసించవచ్చన్నారు. వచ్చే మూడు నెలలు విద్యార్థులకు చాలా విలువైనవని, పాఠశాలలో నిర్వహించే టెస్టులలో ప్రతిభ చాటితే వార్షిక పరీక్షలలో సులువుగా విజయం సాధించ వచ్చని ఆమె తెలిపారు. విద్యతోపాటు, విద్యార్థులు మంచి లక్షణాలను అలవర్చుకొని భవిష్యత్తును తీర్చిదిద్దుకోవచ్చన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పదవ తరగతి తర్వాత తమ భవిష్యత్తు ప్రణాళికలను ముందుగానే సిద్ధం చేసుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థులతో కలిసి ఆమె సహపంక్తి భోజనం చేశారు. అంతకుముందు పాఠశాలలో పారిశుద్ధ్యన్ని, పరిసరాలను, వంటగది, మరుగుదొడ్లను పరిశీలించి పరిశుభ్రతను పాటించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిసిపిఓ నర్సింహులు, ప్రధానోపాధ్యాయులు ఎలిషా, కౌన్సిలర్ సురేష్, చైల్డ్ హెల్ప్ లైన్ జయన్న, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## మృతడి కుటుంబాన్ని పరామర్శించిన శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ నాయకులు



**శ్రీరంగాపూర్, జనవరి 22, (జనంసాక్షి):** శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో మేస్త్రి బోయ కన్నయ్య బుధవారం రోజు ఉదయం 11:09 గంటలకు స్వర్గస్తులయ్యారు. విషయం తెలుసుకున్న మండల కాంగ్రెస్ నాయకులు వారి ఇంటికి వెళ్లి కన్నయ్య గారి కుటుంబ సభ్యులను పరామర్శించివారికి మనోధైర్యమును ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీహరి రాజు, మండల కాంగ్రెస్ నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి, మండల ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి జె ఆశన్న, కాంగ్రెస్ నాయకులు బోయ రాఘవేందర్ పాల్గొన్నారు.

## అలంపూర్ చౌరస్తాలో కందుల కొనుగోలు కేంద్రం ప్రారంభం

- ప్రభుత్వ మద్దతు ధర రూ 7550



**మానవపాడు, జనవరి 22, (జనంసాక్షి):** జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ చౌరస్తా.. స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో,కందుల కొనుగోలు కేంద్రంను ప్రారంభించిన మార్కెట్ కమిటీ చైర్మన్ దొడ్డన్న, వైస్ చైర్మన్ పచ్చర్ల కుమార్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ నీలి శ్రీనివాస్ హాజరై వ్యవసాయ మార్కెట్ యార్డులో కందుల కొనుగోలును బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతును రాజును చేయాలని ఉద్దేశంతో మద్దతు ధర ప్రకటించి కందులను రూ 7550 రూపాయలకు కొనుగోలు కేంద్రం ప్రారంభించడం జరిగిందని తెలిపారు. రైతులు నాణ్యమైన కందులను తీసుకువచ్చి మద్దతు ధర పొందగలరని, 12 శాతం తేమ కలిగి ఉండాలి, కల్తీ గింజలు రంగు పోయిన గింజలు దెబ్బతిన్న గింజలు ఇంటి దగ్గరే జల్లెడ పట్టుకొని కొనుగోలు కేంద్రానికి తీసుకురాగలరని కోరారు. ఈ కార్యక్రమంలో మార్క్ఫెడ్ డిఎం నాగేష్, మార్కెట్ యాడ్ సెక్రటరీ ఎల్ల స్వామి, డైరెక్టర్లు సులోచనమ్మ, రుక్మానందరెడ్డి, పుల్లూరు శ్రీకాంత్, ఉండవెల్లి నాగరాజు, పోతులపాడు కృష్ణయ్య, బోరవెల్లి మస్తాన్ తదితర డైరెక్టర్లు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు



**వనపర్తి బ్యూరో జనవరి 22 (జనంసాక్షి):** పూర్తి పారదర్శకంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల లబ్ది చేకూర్చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయడం కోసం నిర్వహిస్తున్న గ్రామసభల రెండో రోజులో భాగంగా వనపర్తి మున్సిపాలిటీ పరిధిలోని 14వ వార్డు బ్రహ్మంగారి వీధిలో వార్డ్ సభ నిర్వహించగా జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తో పాటు స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ ముఖ్య అతి థులుగా పాల్గొన్నారు. గ్రామ సభను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ.... ఈ జాబితాలో ఇంకా ఏమైనా మార్పు చేర్పులు ఉన్నాయా అనేది ప్రజల సమక్షంలో పెట్టీ ప్రజల అభిప్రాయాలు, సూచనలు తీసుకురావడం జరుగుతుందన్నారు. ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, కొత్త రేషన్ కార్డుల జారీ వంటి ఈ నాలుగు పథకాలకు సంబంధించి అధికారులు గ్రామంలో సందర్శించి రూపొందించిన ,జాబితాలోని పేర్లను గ్రామ సభలో పంచాయతీ సెక్రటరీ చదివి వినిపిస్తున్నట్లు చెప్పారు. చదివిన జాబితాలో ఎవరైనా అర్హులు కానీ వారు ఉంటే గ్రామసభలో నే అభ్యంతరం చెప్పాలని అలాంటి వారి పేర్లు తొలగించడం జరుగుతుందన్నారు. స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి మాట్లాడుతూ మరో గ్యారంటీ అయిన రెండు లక్షల రైతు రుణమాఫీని ఒకేసారి 23 లక్షల మంది రైతులకు రుణమాఫీ చేయడం జరిగిందన్నారు.ప్రభుత్వం ఇచ్చిన గ్యారంటిల్లో భాగంగా జనవరి 26న రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా మరో 4 సంక్షేమ పథకాలు ఇందిరమ్మ ఇళ్లు, భూమి లేని నిరుపేద కూలీలకు సంవత్సరానికి 12 వేల రూపాయలు ఇచ్చే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, సంవత్సరానికి 10 వేల నుండి 12 వేల రూపాయలకు పెంచిన రైతు భరోసా, కొత్త రేషన్ కార్డుల పంపిణీ వంటి సంక్షేమ పథకాలు ప్రారంభించబోతున్నారనీ తెలిపారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ మాట్లాడుతూ నిజమైన అర్హత కలిగిన లబ్ధిదారులకే సంక్షేమ పథకాలు అందాలని గ్రామ సభలు నిర్వహించడం జరుగుతుందన్నారు. జాబితాలో ఏమైనా అభ్యంతరాలు ఉంటే గ్రామ సభలోనే చెప్పాలని ప్రజలకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్డిఓ సుబ్రహ్మణ్యం, మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్, మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్, వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణ, వనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, స్థానిక కౌన్సిలర్ బ్రహ్మచారి, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత సమిష్టి బాధ్యత



**మెదక్ జిల్లా బ్యూరో, జనవరి 22 (జనం సాక్షి):** రోడ్ భద్రత అనేది అందరీ సమిష్టి బాధ్యత ఇందులో ప్రతి ఒక్కరు భాగస్వాములుకావాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. బుధవారం రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో మెదక్ జూనియర్ కళాశాలలో వివిధ పాఠశాలల విద్యార్థులకు ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు అనంతరం ర్యాలిని కలెక్టర్ రాహుల్ రాజ్ ఎస్పీ, ఉదయకుమార్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు మెదక్ కలెక్టరు రాహుల్ రాజ్ ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి...రోడ్ భద్రత నియమాలు సంబంధించి ప్లా కార్డులు పట్టుకుని జూనియర్ కళాశాల నుండి రాందాస్ చౌరస్తా వరకు భారీ ర్యాలీలో పాల్గొన్నారు. విద్యార్థినీ విద్యార్థులు ప్రమాదాల నివారణకు ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై "ట్రాఫిక్ నిబంధనలు పాటించండి ప్రమాదాలను అరికట్టండి" "హెల్మెంట్ ధరించడం మన ప్రాణానికి ఎంతో రక్షణ" విద్యార్థినీ విద్యార్థుల నినాదాలతో పురవీధులు మారుమోగాయి, ర్యాలీ ప్రజల్లో చైతన్య దిశగా కొనసాగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ట్రాఫిక్ రూల్స్ కచ్చితంగా పాటించాలి,ప్రాణం చాలా విలువైనదని రోడ్ భద్రత నియమాలు ప్రతి ఒక్కరూ పాటించాలని కలెక్టర్ రాహుల్ రాజ్ సూచించారు... మోటార్ సైకిల్ మీద ప్రయాణిచ్చే ప్రతి ఒక్కరు తప్పకుండ హెల్మెట్ ను ధరించాలని, మద్యం సేవించి వాహనం నడపరాదని, ఓవర్ స్పీడింగ్ ఓవర్ టే కింగ్ చెయ్యరాదనిచెప్పారు. తల్లితండ్రుల చేతుల్లో విద్యార్థుల భవిషత్తు ఉంటుంది అన్నారు. మీ తల్లి దండ్రులకు బైక్ నడిపే టప్పుడు హెల్మెట్ పెట్టుకోవాలని విద్యార్థులు చెప్పాలని కోరారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత నియమాల కోసం అనేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. రోడ్డు భద్రత అవగా హన కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా 20% మరణాలు జిల్లాలు తగ్గాయి అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ అధికారి ఆర్. వెంకటస్వామి, ఆర్ అండ్ బిఈఈ ఈసర్దార్ సింగ్ డీఎస్పీ ప్రసన్నకుమార్,, ఎం.ఈ.ఓ నీలకం ఠం, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ విజయలక్ష్మి, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు శ్రీలేఖ, శ్రీనివాస్ సంబంధిత అధికారులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజలు గొలుసుకట్టు వ్యాపారాల జోలికి వెళ్లవద్దు



**వనపర్తి క్రైమ్ జనవరి 22 (జనంసాక్షి):** ప్రజల సొమ్ము దోచుకోనేందుకు సైబర్ నేరగాళ్ళు రోజు,రోజుకి కొత్త కొత్త పోకడలతో ప్రజల బలహీనతలను పెట్టుబడిగాచేసుకోనేందుకు సైబర్ నేరగాళ్లు కొత్త పంథాలను ప్రయోగిస్తున్నారు. మోసపూరిత వాగ్దానాలు, ప్రకటనలతో మోసాలకు పాల్పడుతున్న మల్టీ లెవెల్ మార్కెటింగ్ స్కీముల పట్ల ప్రజలు అప్రమత్తంగా వుండాలని వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ప్రజలకు సూచించారు. గొలుసుకట్టు వ్యాపారాలు చేస్తూ ప్రజలను మోసం చేసే మల్టిలెవెల్ వ్యాపారాలు పెరుగుతున్నాయి. నిత్య సరుకులు, గృహోపకరణాలు, వ్యవసాయ అను బంధ ఉత్పత్తులు, క్రిప్టో కరెన్సీ మొదలగు వాటి పేర్లు చెప్పి ప్రజలను ఆర్థిక మోసాలకు గురిచేసే మోసాలు ఎక్కువగా జరుగుతున్నాయి.మీ క్రింద ఎక్కువ మంది ఎజెంట్లను చేర్పించి తక్కువ కాలంలో ఎక్కువ లాభాలు పొందండి అనే వాటిని నమ్మవద్దు అని జిల్లా ఎస్పీ అన్నారు. ఇలాంటి మల్టీలెవల్ వ్యాపారం చేస్తూ ప్రజల నుండి డబ్బులు సేకరించి ఆర్దికంగా మోసం చేసిన విషమై పోలీసులు ప్రత్యేక చొరవ తీసుకుని బాధితులను చైతన్య పరిచి ఫిర్యాదులు తీసుకుని జిల్లాలో రెండు కేసులు నమోదు చేశామని గుర్తుచేశారు. చైన్ సిస్టం మార్కెటింగ్ వ్యాపారాల ద్వారా ఆర్థికపరమైన మోసాలు జరుగుతున్నాయని ప్రజలు గుర్తించాలని కోరారు.ఎక్కువమంది ఏజెంట్లను చేర్పిస్తే రివార్డులు, పాయింట్లు లభిస్తాయని కేటుగాళ్లు ఆశ చూపుతారు. ఇలాంటి వారి మాయమాటలు నమ్మి అత్యాశకు పోతే భారీగా ఆర్థిక నష్టం జరుగుతుంది అన్నారు.సోషల్ మీడియాలో వచ్చే అబద్ధపు ప్రకటన పట్ల అందరూ అప్రమత్తంగా ఉండాలి, అనుమానాస్పద ప్రకటనలు,వెబ్ లింకులు, ఏపీకె ఫైల్స్ లాంటివి డౌన్లోడ్ చేయవద్దు. మోసపూరిత ప్రకటనలపై, ఆర్థిక మోసాలపై వెంటనే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930, వాట్సప్ నెంబర్ 8712672222 ద్వారా ఫిర్యాదు చేయండని తెలిపారు.వనపర్తి జిల్లాలో జరుగుతున్న సైబర్ నేరాలను జిల్లా సైబర్ సెక్యూరిటీ బ్యూరో డిఎస్పీ ఎన్ బి, రత్నం ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ బాధితులు వెంటనే పోలీస్టేషన్ లలో సైబర్ వారియర్స్ ను కలిసేలా చేసి సంబంధిత బ్యాంకు వారితో మాట్లాడి అమౌంట్ ను హోల్డింగ్ చేపించడం, గ్రామాలలో సైబర్ వారియర్స్ ద్వారా ప్రజలకు అవగాహనా కల్పించడం జరుగుతుందన్నారు.

# రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేయాలి



**మెదక్ జిల్లా బ్యూరో, జనవరి 22 (జనం సాక్షి):** రెండు లక్షల రూపాయల వరకు రుణమాఫీ చేయాలని ప్రజా పాలన గ్రామసభలో తీర్మానించారు. మెదక్ జిల్లా కొల్చారం మండలంలోని కొంగోడు గ్రామంలో బుధవారం ఏపీవో మహిపాల్ రెడ్డి అధ్యక్షతన ప్రజా పాలన గ్రామసభ జరిగింది. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు కుకునూరు సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ కొంగోడు సొసైటీలో కొంగోడు, నాయిని జలాల్పూర్ గ్రామాలకు చెందిన 320 మంది సభ్యులు ఉండగా రూ. 2.38 కోట్లు రుణమాఫీ కోసం పంపగా, 183 మంది సభ్యులకు గాను రూపాయలు 91 లక్షలు మాఫీ అయ్యాయని, 137 మంది సభ్యులకు రూ. రూపాయలు ఒక కోటి ముప్పై ఎనిమిది లక్షలు మాఫీ జరగలేదని వివరించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సీఈవో సాయి రెడ్డి, ఎఫ్ ఏ సత్యనారాయణ పంచాయతీ కార్యదర్శి మౌనిక ఏపీ ఓ మైపాల్ రెడ్డి, కొప్పుల యేసు రాజు, కొల్చారం మండల్ కాంగ్రెస్ పార్టీ ఎస్ఎల్ గ్రామ అధ్యక్షుడు లక్ష్మయ్య, కిషన్, ఎస్ ఐ మహ్మద్ గౌస్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అర్హులందరికీ సంక్షేమ పథకాలు



**మానవపాడు, జనవరి 22, (జనంసాక్షి):** జోగులంబ గద్వాల జిల్లా, అలంపూర్ నియోజకవర్గ పరిధిలోని.. ఉండవెల్లి మండలం పుల్లూరు గ్రామంలో బుధవారం రైతు వేదిక కార్యాలయంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సభలో నాలుగు పథకాలకు సంబంధించి అర్హుల గుర్తింపు, ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా లబ్ధిదారులు ఎంపిక లబ్ధిదారుల జాబితా గ్రామసభల్లో ప్రకటన అర్హత ఉన్న పేర్లు లేకపోతే మళ్లీ దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ నీలి శ్రీనివాసులు, కాంగ్రెస్ గ్రామ ఇన్చార్జి శ్రీకాంత్ హాజరై రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి ఎంపీడీవో, అధికారులతో ఆరాధించి ప్రజలకి అందరికీ అర్హులకు అందరికీ పథకాలు వర్తించే విధంగా చర్చించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధికారి తిమ్మన్న, పంచాయతీ సెక్రటరీ ప్రవీణ్ కుమార్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు, కాంగ్రెస్ కార్యకర్తలు రామాంజనేయులు, ధను, మహేష్, తదితరులు హాజరయ్యారు.

## అత్యవసర పరిస్థితుల్లో రక్తదానం చేసిన యువకుడు



**రాజోలి, జనవరి 22, (జనంసాక్షి):** ఆపదల్లో ఉన్నాం రక్తం కావాలని ఎవరు ఫోన్ చేసినా ఆ యువకుడు స్పందిస్తాడు. ఎంతదూరమైనా వెళ్లి, వారికి కావాల్సిన రక్తం దానం చేస్తాడు. ఎంతో మంది ప్రాణాలు కాపాడటమే కాదు. ఇతర సేవా కార్యక్రమాల్లోనూ ముందువరుసలో నిలుస్తున్నాడు సుదీప్ అనే యువకుడు. ఇక వివరాల్లోకెళ్తే..కర్నూల్ పట్టణంలోని ఆదిత్య ఆస్పత్రిలో బుధవారం రక్తహీనతో చికిత్స పొందుతున్న ఓ మహిళకు అత్యవసరంగా ఏ పాజిటివ్ రక్తం అవసరం కావడంతో రక్తదాతల నిర్వాహకుల సమాచార మేరకు వడ్డేపల్లి మండలంలోని తనగల గ్రామానికి చెందిన సుదీప్ అనే యువకుడు ఆసుపత్రికి చేరుకొని సకాలంలో రక్తాన్ని ఇచ్చాడు. రక్తదానం చేసిన యువకుడిని ఆసుపత్రి సిబ్బంది, తన స్నేహితులు అభినందించారు.

## బాధిత కుటుంబానికి అండగా ద్యాపా నిఖిల్ రెడ్డి



**ఉర్కొండ, జనవరి 22, (జనంసాక్షి):** మండలంలోని గ్రామాలలో ఎవరికి ఆపద వచ్చిన నేనున్నానని భరోసానిస్తున్నారు ద్యాప నిఖిల్ రెడ్డి. జగబోయిన్ పల్లి గ్రామానికి చెందిన కేశ యాదయ్య అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాధారం మాజీ సర్పంచ్, కాంగ్రెస్ మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ద్యాప నిఖిల్ రెడ్డి మృతుడి కుటుంబానికి కాంగ్రెస్ నాయకుల ద్వారా 5000/- అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ సుధాకర్ రెడ్డి, నాయకులు శేఖరా చారి, సయ్యద్ అహమద్, శ్యామ్ సుందర్ గౌడ్, అంజిరెడ్డి, జంగయ్య, ఖాసీం, నర్సిహ్మ, మల్లేష్, లక్ష్మయ్య, లింగం, రాములు పాల్గొన్నారు.

## బీసీ పొలిటికల్ జేఏసీ ఉండవల్లి అధ్యక్షుడిగా శేరుపల్లి ఎల్లగౌడ్ నియామకం



**మానవపాడు, జనవరి 22, (జనంసాక్షి):** జోగులాంబ గద్వాల జిల్లా, అలంపూర్ నియోజకవర్గ పరిధిలోని.. బిసి పొలిటికల్ జేఏసీ ఉండవల్లి మండల అధ్యక్షుడిగా శేరుపల్లి గ్రామానికి చెందిన ఈడిగ ఎల్లగౌడ్‌ని నియమిస్తూ.. రాష్ట్ర చైర్మన్ రాచాల యుగేందర్ గౌడ్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. అలంపూర్ పట్టణంలో నియమాక పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా ఎల్లగౌడ్ మాట్లాడుతూ.. బీసీలను చైతన్యం చేసి బీసీల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేస్తూ, బీసీల రాజ్యాధికారం కోసం పాటుపడతానన్నారు.. ఈ కార్యక్రమంలో బిసి సంఘాల గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

## జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు 2025

➤ 01-01-2025 నుండి 31-01-2025 వరకు



**నాగర్ కర్నూల్, ఆర్సీ, జనవరి 22(జనంసాక్షి):**
ట్రాఫిక్ రూల్స్‌ని పాటిద్దాం రోడ్డు ప్రమాదాలను నివారిద్దాం అనే నినాదంతో ప్రస్తుత రహదారి భద్రత మాసోత్సవం ఏర్పాటు చేయడం జరిగింది. అమూల్యమైన ప్రజల ప్రాణాలను కాపాడండి. ప్రమాద రహిత బంగారు తెలంగాణ కొరకు అందరం కలిసి శ్రమిద్దాం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీగా నిర్వహించి చౌరస్తాలో అవగాహన సదస్సు జిల్లా కలెక్టర్ బడావత్ సంతోష్, జిల్లా ఎస్పీ గైక్వాడ్, అడిషనల్ ఎస్పీ రామేశ్వర్, రవాణా శాఖ అధికారి బాలు నాయక్, డి.ఎస్.పి బుర్రి శ్రీనివాసులు, సీఐ కనకయ్య, ఎస్సై గోవర్ధన్ పోలీస్ శాఖ మరియు ఆర్టీసీ సిబ్బంది. కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆడపిల్లలు సమాజానికి మణిహారం

➤ జిల్లా సంక్షేమ అధికారిని సుధారాణి



**వనపర్తి, క్రైమ్ జనవరి 22, (జనంసాక్షి):** ఆడపిల్లలు సమాజానికి మణిహారం ఆడపిల్లలకు రక్షణ కల్పితం వారి బంగారు భవిష్యత్తుకు పునాది వేద్దామని జిల్లా సంక్షేమ అధికారిని సుధారాణి అన్నారు. వనపర్తి జిల్లాలో బుదవారం జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ లోని జిల్లా మహిళా సాధికారిక కేంద్రం వారు భేటీ బచావో బేటి పడావో పథకం పది సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారి ఆధ్వర్యంలో సాంఘిక సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాల నాగవరంలో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆమె విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయిస్తూ ఆడపిల్లలు సమాజానికి మణిహారం ఆడపిల్లలకు రక్షణ కల్పితం వారి బంగారు భవిష్యత్తుకు పునాది వేద్దామని అన్నారు. స్వేచ్ఛాయుతమైన వాతావరణం, పోషకాహారం వారి అభివృద్ధికి తోడ్పడుదామని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. తదనంతరం ర్యాలీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కే సుధారాణి, డిస్టిక్ మిషన్ కోఆర్డినేటర్ భాస్కర్, జండర్ స్పెషలిస్టులో శ్రీవాణి ,సలోమి, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ విజయలక్ష్మి, అధ్యాపక బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎబివిపి ఆధ్వర్యంలో క్రీడోత్సవ్ పోస్టర్ విడుదల



**నాగర్‌కర్నూల్ జిల్లా బ్యూరో, జనవరి 22, (జనంసాక్షి):** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో బుధవారం క్రీడోత్సవ్ 2025 పోస్టర్ ను విడుదల చేసారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, రవి తేజ జూనియర్ కళాశాల, పద్మావతి జూనియర్ కళాశాల, విశ్వవికాస్ డిగ్రీ కళాశాలలో క్రీడోత్సవ్ పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా నాగర్ కర్నూల్ జిల్లా కేల్ కన్వీనర్ రమేష్ మాట్లాడుతూ, విద్యార్థుల శారీరక, మానసిక దృఢతకు క్రీడలు ఎంతో అవసరమని తెలిపారు. క్రీడలు విద్యార్థుల సర్వాంగ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తాయని, క్రమశిక్షణ, పోరాటపటిమ, జట్టు స్ఫూర్తి, సమరసత భావనలను అభివృద్ధి చేసేలా క్రీడా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వివరించారు. ఖేలో భారత్ పేరుతో దేశవ్యాప్తంగా అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ చేపట్టిన ఈ కార్యక్రమంలో గ్రామీణ స్థాయి నుండి పట్టణ స్థాయి వరకు క్రీడలపై ఆసక్తి ఉన్న విద్యార్థులను ప్రోత్సహిస్తూ, గెలుపోటములను పరిచయం చేసి, వారి జీవిత లక్ష్యాలను సాధించేందుకు సహాయపడడం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు

➤ అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ



**చారకొండ, జనవరి 22, (జనంసాక్షి):** తెలంగాణ ప్రజాప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందించేందుకే గ్రామాల్లో ప్రజాపాలన గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని రైతువేదికలో జరిగిన ప్రజాపాలన గ్రామసభకు ఎమ్మెల్యే వంశికృష్ణ ముఖ్యఅతిథులుగా హజరై మాట్లాడారు. ఇందిరమ్మ ఇళ్లు, రైతుభరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులను గ్రామసభల ద్వారా గ్రామాల్లో అర్హులైన ప్రతి ఒక్కరికి ఈనెల 26 నుంచి అందించడమే ప్రభుత్వ లక్ష్మం అని అన్నారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండె వెంకట్ గౌడ్, డీసీసీ ప్రధాన కార్యదర్శి మహేందర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జమ్మికింది బాల్ రాంగౌడ్, ఎంపీడీవో ఇసాక్రుసేన్, మిషన్ భగీరథ ఏఈ రితిష్, ఆర్ఐ భరత్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు లక్ష్మయ్యగౌడ్, మాజీ ఎంపీటీసీ గ్యార లక్ష్మణ్, మండల కాంగ్రెస్ యూత్ ప్రసిడెంట్ గణేష్, ఎన్ఎస్ యుఐ మండల అధ్యక్షుడు గోరేటి శివ, మండల మైనార్టీ అధ్యక్షుడు సత్తార్, జేసీబీ వెంకటయ్యగౌడ్, శంకర్ గౌడ్, గజ్జె కొండలయ్య గౌడ్, గుండె శివగౌడ్, సందిప్ రెడ్డి, తిరుమలేష్ పాల్గొన్నారు

## విద్యార్థుల విద్య పట్ల శ్రద్ధ వహించి నాణ్యమైన విద్యా బోధన చేయాలి

➤ జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగరావు



**గద్వాల నడిగడ్డ, జనవరి 22, (జనంసాక్షి):** విద్యార్థుల విద్య పట్ల శ్రద్ధ వహించి, నాణ్యమైన విద్యా బోధన చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ రావు అన్నారు. బుధవారం ధరూర్ మండలంలోని జడ్.పి.హెచ్.ఎస్. పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించి, విద్యార్థులను బాగా అభ్యసించి ఉత్తమ మార్కులు సాధించాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థుల అభివృద్ధికి ప్రాధాన్యతనిచ్చేలా మెరుగైన బోధన అందించాలని ఉపాధ్యాయులకు సూచనలు చేశారు. విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం, తయారీ విధానము స్టోర్ రూమ్‌లను పరిశీలించి విద్యార్థులకు నాణ్యమైన భోజనము మెనూ ప్రకారం అందించాలని పేర్కొన్నారు. పాఠశాలకు రావడం మానేసిన డ్రాప్ అవుట్ విద్యార్థులను ప్రత్యేకంగా కలుసుకొని, వారి సమస్యలను అడిగి తెలుసుకుని,మళ్లీ పాఠశాలకు వచ్చేలా వారికి మద్దతు ఇచ్చారు. విద్యార్థుల చదువుకు అవసరమైన ప్రోత్సాహక చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యాక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సంబంధిత అధికారులు, ప్రజలు, పాల్గొన్నారు.

## అర్హులందరికీ సంక్షేమ పథకాల ఫలాలను అందించడమే ప్రభుత్వ లక్ష్యం

➤ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ



**మఖ్తల్, జనవరి 22, (జనంసాక్షి):** ప్రజా ప్రభుత్వంలో అర్హులందరికీ సంక్షేమ పథకాల ఫలాలను అందించడమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నామని, పార్టీలు, వర్గాలకు అతీతంగా ప్రభుత్వ పథకాలకు అర్హులకు అమలు చేస్తామని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి దామోదర రాజనర్సింహ స్పష్టం చేశారు. ప్రభుత్వం ముందే చెప్పినట్లు 200 యూనిట్లు విద్యుత్తు, ఉచిత బస్సు ప్రయాణం, గ్యాస్ సిలిండర్లు ఇచ్చామని, ఇప్పుడు ఇందిరమ్మ పేరిట ఇండ్లు, ఆత్మీయ భరోసా, రైతు భరోసా, కొత్త రేషన్ కార్డులను కూడా పరువులందరికీ అందజేస్తామన్నారు. గత పదేళ్లుగా కొత్త రేషన్ కార్డులు ఇవ్వలేదన్నారు. జాబితాలో పేర్లు లేని వారు నిరాశ చెందకుండా అధికార యంత్రంగానికి దరఖాస్తులు ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్య విధాన పరిషత్ కమిషనర్ అజయ్ కుమార్, డీజీఎంఐడిసి చీఫ్ ఇంజనీర్ దేవేందర్ కుమార్, ఎస్.ఈ. సురేందర్ రెడ్డి, ఈఈ జైపాల్ రెడ్డి, డీఈకృష్ణ మూర్తి, ఆర్డిఓ రాం చందర్ నాయక్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సౌభాగ్య లక్ష్మి, మక్తల్ ఆస్పత్రి సమన్వయకర్త డాక్టర్ మల్లికార్జున్, తహసిల్దార్ సతీష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ భోగి శ్వర్, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## 2025 డైరీ బహుకరణ చేసిన జిల్లా అధ్యక్షులు శ్రీ వై జనార్ధన్ రెడ్డి



**కృష్ణ, జనవరి 22, (జనంసాక్షి):** మండల విద్యాధికారి శ్రీ నిజాముద్దీన్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీ గణేశ్ సింగ్ పిఆర్‌టియుటిఎస్, 2025 డైరీ బహుకరణ చేసిన పిఆర్‌టియుటిఎస్ కృష్ణ మండల అధ్యక్షులు శ్రీ దండు శేఖర్, ప్రధాన కార్యదర్శి శ్రీ యం ఆర్ అజయ్, గౌరవ అధ్యక్షులు శ్రీ యన్ శివరాజ్, కార్యదర్శి రామకృష్ణ, రాష్ట్ర భాద్యులు విదుర్ కుమార్, యం శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

# స్వీయ రక్షణ, కుటుంబం క్షేమం కోసం వాహనదారుడు హెల్మెట్ ధరించాలి

• జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు

**గద్వాల నడిగడ్డ, జనవరి 22, (జనంసాక్షి):** ప్రతి ద్విచక్ర వాహనదారుడు తన స్వీయ రక్షణతో పాటు తన కుటుంబ క్షేమం కోసం హెల్మెట్ తప్పక ధరించాలని, ప్రతి ఒక్కరు ట్రాఫిక్-రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ ప్రమాదాల నివారకు కృషి చేయాలని జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు విద్యార్థులకు పిలుపునిచ్చారు. జాతీయ రోడ్ భద్రతా మహోత్సవాలను పురస్కరించుకొని జిల్లా ఆర్ టి ఏ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని కృష్ణ వేణి చౌక్ వద్ద విద్యార్థులతో ఏర్పాటు చేసిన అవగాహన ర్యాలికీ జిల్లా ఎస్పీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నిత్య జీవితంలో తప్పకుండా ట్రాఫిక్ నియమాలు పాటిస్తామని విద్యార్థులతో ప్రతిజ్ఞ చే




యించిన అనంతరం విద్యార్థుల ర్యాలీని జిల్లా ఎస్పీ జెండా ఊపి ప్రారంభించారు. కృష్ణ వేణి చౌక్ లో ప్రారంభమైన ర్యాలీ న్యూ బస్ స్టాండ్, సుంకులమ్మ మెట్టు, ఓల్డ్ బస్ స్టాండ్ వరకు కొనసాగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ వాహనదారులు చేసే చిన్న చిన్న తప్పిదాల కారణంగా జరిగే రోడ్డు ప్రమాదాల వల్ల వాహనదారులు భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తోందని, ముఖ్యంగా ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలు పాటించడం తనవంతు బాధ్యతగా గుర్తించాల్సిన అవసరం వుందని, విద్యార్థులు రోడ్డు భద్రత గురించి కుటుంబ సభ్యులకు, బంధువులకు తెలియజేయాలని, హెల్మెట్ లేకుండా బైక్ పై కుటుంబ సభ్యులు బయటకు వెళ్లకుండా చూడాలని అన్నారు. పరిమితికి మించి ఎక్కవ సంఖ్యలో ఆటోలలో వెళ్లరాదని, అతివేగం, అజాగ్రత్తతో ప్రమాదాలను కొని తెచ్చుకోవద్దని అన్నారు. ఈర్యాలీలో డి.ఎస్పీ వై. మోగిలయ్య, గద్వాల సిఐ టి.శ్రీను, ఆర్ టి ఓ కృష్ణ రెడ్డి, ఎంవిఐ రాములు, ఏఓ రమేష్ కుమార్, గద్వాల టౌన్, రూరల్ ఎస్సైలు కళ్యాణ్ కుమార్, శ్రీకాంత్, ట్రాపిక్ ఎస్సై బాల చందర్, ట్రాపిక్ సిబ్బంది, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## బాలికల గురుకుల పాఠశాలలో రాత్రి బస చేసిన జిల్లా కలెక్టర్



**మఖ్తల్, జనవరి 22, (జనంసాక్షి):** మక్తల్ నియోజకవర్గ కేంద్రంలోని ఊట్కూరు సాంఘిక సంక్షేమ శాఖ బాలికల రెసిడెన్షియల్ పాఠశాల/ కళాశాల ను బుధవారం రాత్రి జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, ట్రైనీ కలెక్టర్ గరిమా నరుల తో కలిసి ఆకస్మికంగా సందర్శించారు. విద్యార్థినిలకు వండిన భోజనాన్ని పరిశీలించారు. టీచర్స్, మెస్ కమిటీతో భోజనం ఎలా ఉంటుందని అడిగి తెలుసుకున్నారు. రోజూ వారీగా భోజనాన్ని ఎవరెవరు రుచి చూస్తున్నారని అడిగారు. వసతి గృహంలో ఎంత మంది విద్యార్థినులు ఉన్నారని అడిగి తెలుసుకున్నారు. అలాగే బియ్యం బస్తాలలో ఉన్న బియ్యాన్ని చూసి, బియ్యం స్టాక్ రిజిస్టర్‌ను చెక్ చేశారు. బియ్యం బస్తాలను కొంచెం ఎత్తులో నిల్వ చేయాలన్నారు. బియ్యాన్ని ఎప్పుడెప్పుడు శుభ్రం చేస్తున్నారని వంట ఏజెన్సీ నిర్వాహకులను



ప్రశ్నించారు. భోజనం చేస్తూ విద్యార్థినులతో కాసేపు ముచ్చటించారు. మెనూ ప్రకారం అల్పాహారం, మధ్యాహ్న, రాత్రి భోజనం, స్నాక్స్ అందించాలని సూచించారు. ఏమైనా సమస్యలు ఉంటే చెప్పాలని విద్యార్థులను అడగడంతో మిషన్ భగీరథ నీటి గురించి విద్యార్థినిలు ప్రస్తావించడంతో మిషన్ భగీరథ అధికారిని పిలిపించి నీటి సమస్య ఏమైనా ఉంటే పరిష్కరించుకోవాలని సూచించారు. నీటిని పరీక్షించాలని భగీరథ ఈఈకి చెప్పాలని తెలిపారు. అనంతరం పదో తరగతి ఏ,బీ సెక్షన్ విద్యార్థినుల స్టడీ అవర్ ను పరిశీలించారు. పదో తరగతి పరీక్షలకు ఎలా సిద్ధం అవుతున్నారని అడిగి తెలుసుకున్నారు. తొమ్మిదో తరగతి గదిలోకి వెళ్ళి విద్యార్థినులతో మాట్లాడారు. భోజనం బాగుంటుందా లేదా అని, ఎలాంటి ఆటలు ఆడుతారని అడిగారు. భవిష్యత్తులో మీరేం అవుతారని, మీ ఆశయం ఏమిటని విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు. ఇంకా ఏమైనా ఉంటే పరిశీలించి నివేదిక ఇవ్వాలని తహసిల్దార్ సతీష్ కుమార్, ఎంపీడీవో రమేష్, మున్సిపల్ కమిషనర్ భోగిశ్వర్ ను ఆదేశించారు. వసతి గృహంలోనే కలెక్టర్, ట్రైనీ కలెక్టర్ రాత్రి బస చేశారు.

## శ్రీ సద్గురు శాంతప్ప మహారాజ్ గారి 68వ ఆరాధన మహోత్సవం

• ముఖ్యఅతిథిగా పాల్గొన్న అందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్



**రేగోడ్, జనవరి22, (జనంసాక్షి):** శ్రీశ్రీ సద్గురు శాంతప్ప మహారాజు గారి68 వ వార్షికోత్సవ మహోత్సవంను పురస్కరించుకొని మెదక్ జిల్లా రేగోడు మండల పరిధిలోని ఆర్. ఇటిక్యాల గ్రామంలో బుధవారం నాడు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం నుంచి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి మహారాజ్ గారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ మాజీ ప్రజా ప్రతినిధులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు పట్లోళ్ళ జైపాల్ రెడ్డి, వరం మాజీ చైర్మన్ వీరారెడ్డి, పుల్కల్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు విజయ్ కుమార్, రేగోడ్ మండల ప్రధాన కార్యదర్శి సుంకే రమేష్, శివాజీ రావు, బస్వరాజ్ పాటిల్, బుద్ది రెడ్డి, మాజీ ఎంపిటిసి గొల్ల నర్సింలు, కమ్మరి ఆంజనేయులు, గ్రామ యువకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు

• గ్రంథాలయ సంస్థ చైర్మన్ జి.అంజయ్య



**రాయికోడు, జనవరి 22, (జనంసాక్షి):** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను కులమతాలకు కతీతంగా ప్రతి ఒక్కరూ సద్వినియోగ చేసుకోవాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జి.అంజయ్య అన్నారు. బుధవారం మండల పరిధిలోని కర్చల్, మామిడిపల్లి, జంబిగి, మహబద్పూర్, కంజమల్పూర్ మాటూర్, కోడూర్, కుసునూర్, తదితర గ్రామాలలో గ్రామ సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పార్టీల కతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తుందన్నారు. ఇందులో భాగమే అర్హులందరికీ రేషన్ కార్డులు ,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, తదితర పథకాలు అందిస్తుందన్నారు జాబితాలో అర్హులైన వారి పేర్లు లేకపోతే ఎవరు కూడా దిగులు పడ కూడదన్నారు. అనంతరం ఇటీవలన ఎన్నికైన శ్రీ వీరభద్రేశ్వర దేవాలయ కమిటీ చైర్మన్ సతీష్ కులకర్ణి, వైస్ చైర్మన్ భీమయ్యలను జంబిగీ గ్రామ నాయకులు ప్రజలు కార్యకర్తలు హనుమాన్ మందిర్ వద్ద శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాలాజీ నర్సింలు, వీరభద్రేశ్వర స్వామి దేవాలయ కమిటీ చైర్మన్ సతీష్ కులకర్ణి , మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ లు కేదార్నాథ్ పాటిల్, ఎం యేసయ్య, మండల యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఏ. ప్రభాకర్ పాల్గొన్నారు.

## నర్వ ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన వైద్య ఆరోగ్య శాఖ మంత్రి



**నర్వ, జనవరి 22, (జనంసాక్షి):** నర్వ మండల కేంద్రంలో ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని నిన్న రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ దామోదర్ రాజనర్సింహా మఖ్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు, డాక్టర్ వాకిటి శ్రీహరి సందర్శించారు. హాస్పిటల్లో మౌలిక సదుపాయాలు, సిబ్బంది కొరతను మంత్రి, ఎమ్మెల్యే దృష్టికి స్థానిక నాయకులు తీసుకొచ్చారు. పెరుగుతున్న జనాభా కారణంగా 30 పడకల ఆసుపత్రిగా అప్ గ్రేడ్ చేయాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెన్నయ్య సాగర్ వివిధ నాయకులు మంత్రికి వినతి పత్రం ఇచ్చారు. ఆసుపత్రి ఆవరణలో పరిశుభ్రంగా ఉంచాలని వైద్యాధికారి సౌభాగ్య లక్ష్మిని మంత్రి ఆదేశించారు. ఆసుపత్రి పడకలను ల్యాబ్‌ను పరిశీలించి ఎన్ని రకాల పరీక్షలు నిర్వహిస్తారు అని అడిగి తెలుసుకున్నారు. జిల్లా వైద్యధికారి వెంకటరమణకు పాలు సూచనలు సూచించారు. కాంగ్రెస్ నాయకులు మంత్రిని ఎమ్మెల్యేని శాలువాతో సన్మానించారు. ఈకార్యక్రమంలో డిఎస్పి, లింగయ్య ఎంపీడీఓ శ్రీనివాస్ ఎంఆర్ఓ మల్లా రెడ్డి ముఖ్య కాంగ్రెస్ శ్రేణులు పోలీస్ చంద్రశేఖర్ రెడ్డి, యం రవీందర్ రెడ్డి, పాలు గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ కచ్చితంగా న్యాయం చేస్తాం



**ఉర్కొండ, జనవరి 22, (జనంసాక్షి):** మండలంలోని మాదారం గ్రామంలో ఎమ్మార్వో రామకోటి, ఊరుకొండ పేట గ్రామంలో ఎంపీడీవో కృష్ణయ్య, రామ్ రెడ్డి పల్లి గ్రామంలో వ్యవసాయ అధికారి దీప్తి ఆధ్వర్యంలో ప్రజా పాలన గ్రామసభలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల ప్రజాపాలన-సంక్షేమ పథకాల సంబంధించిన గ్రామంలోని లబ్ధిదారుల ఎంపిక వివరాల సేకరణ గురించి ఆరా తీశారు. ఎమ్మార్వో రామకోటి, ఎంపీడీవో కృష్ణయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అర్హులైన ప్రతి పేదవానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ గ్రామ సభలు నిర్వహిస్తుందని తెలిపారు. ప్రజాపాలనలో ఉన్న లబ్ధిదారుల జాబితా ఫైనల్ కాదు. గ్రామసభల ద్వారా అధికారులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు గ్రామస్తులు కలిసి తీర్మానం చేసిన జాబితాలు కలెక్టర్ కార్యాలయానికి పంపిస్తారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో రామకోటి, ఎంపీడీవో కృష్ణయ్య, వ్యవసాయ అధికారి దీప్తి, కార్యాలయ సిబ్బంది, పాల్గొన్నారు.

## తూర్పు గార్లపాడు గ్రామసభల్లో గందరగోళం



**రాజోలి, జనవరి 22, (జనంసాక్షి):** ప్రజాపాలన గ్రామసభలో రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇండ్లు పథకానికి అర్హులను కాదని అనర్హుల పేర్లను ఎంపిక చేశారని తూర్పు గార్లపాడు గ్రామస్తులు ఆగ్రహ వ్యక్తం చేశారు. బుధవారం రాజోలి మండలంలోని తూర్పు గార్లపాడు గ్రామంలో ప్రజాపాలన గ్రామసభలో ఇందిరమ్మ ఇండ్లు పథకంలో భూమి, ఇళ్ళు, ట్రాక్టర్లు ఉన్నవాళ్ళ సభ్యుల పేర్లు వచ్చాయని, భూమిలేని నిరుపేదల పేర్లు రాలేదని గ్రామస్తుల ఆగ్రహం వ్యక్తం చేశారు. అర్హులను వదిలేసి కాంగ్రెస్ నాయకులు చెప్పిన వారినే పథకాలకు ఎంపిక చేశారని, ఇందిరమ్మ ఇండ్లకు ఒకే ఇంటి నుంచి ఇద్దర్ని ఎంపిక చేశారని, లేనివాళ్లను వదిలి ఉన్నోళ్లకే లబ్ధికలిగేలా జాబితాలు తయారు చేశారని నిలదీశారు. దీంతో గ్రామసభలో గందరగోళం ఏర్పడి సగానికన్నా ఎకువగా గ్రామస్తులు సభనుంచి మధ్యలోనే నిష్క్రమించారు.

## పదేళ్ల పాలనలో పట్టణాలు నిర్వీర్యమయ్యాయి

- నిరుపేదలందరికీ ప్రభుత్వ ఫలాలు అందించడమే లక్ష్యంగా ముందడుగు
- వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి



**వనపర్తి బ్యూరో, జనవరి 22, (జనంసాక్షి):** మున్సిపాలిటీలలోని నిరుపేద కూలీలకు సైతం ఇందిరమ్మ ఆత్మీయ భరోసా లబ్ధి చేకూరేలా రాష్ట్ర ముఖ్యమంత్రి తో మాట్లాడి అమలయ్యే విధంగా చూస్తామని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి తెలిపారు.బుధవారం వనపర్తి పట్టణంలోని 13, 14 19,, 20, 21, 22, 23, వార్డులలో నిర్వహించిన ప్రజా పాలన గ్రామ సభలలో వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పాల్గొని మాట్లాడుతూ వనపర్తి పట్టణంలోని వార్డులలో నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభల పరిశీలనలో పట్టణంలోనూ నిరుపేద కూలీలు ఉన్నారని గుర్తించామని ఇందుకు సంబంధించి పట్టణాలలో ఉన్న నిరుపేద కూలీలకు సైతం ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వర్తింపజేసేలా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి అమలయేలా చూస్తామన్నారు.పదేళ్ల బిఆరెస్ పాలనలోపట్టణాలు, గ్రామాలు పూర్తిగా నిర్వీర్యమైపోయాయని, నాయకులు దోచుకుని దాచుకున్నారే తప్ప నిరుపేద ప్రజల గురించి పట్టించుకోలేదని విమర్శించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి, జిల్లా స్థానిక సంస్థల అదనం కలెక్టర్ సంచిత గంగ్వార్ ఆర్డీవో సుబ్రహ్మణ్యం, మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్, కాంగ్రెస్ పార్టీ వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్, మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్, మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, కౌన్సిలర్లు బ్రహ్మం చారి వెంకటేష్, చంద్రకళ ఎల్ఐసి కృష్ణ, చీర్ల సత్యం, నందిమల్ల భువనేశ్వరి శ్యామ్, వనపర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త లక్కాకుల సతీష్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## శనిగరం పాఠశాలలో స్కూల్ కాంప్లెక్స్ సమావేశం



**కోహెడ, జనవరి 22, (జనంసాక్షి):** మండలంలోని శనిగరం ఉన్నత పాంశాలలో ప్రాథమిక స్థాయి స్కూల్ కాంప్లెక్స్ సమావేశం నిర్వహించడం జరిగిందని ఎం ఈ ఓ రాళ్ళబండి సమ్మయ్య అన్నారు.ఈ సమావేశానికి మండలంలోని 50% ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు హాజరయ్యా రని ఎంఈఓ రాళ్ళబండి పద్మయ్య తెలిపారు. ఈ సమావేశంలో పాఠ శాలల నిర్వహణ, విద్యార్థులకు అందించే పౌష్టికాహారం, అభ్యసన సామర్థ్యాలు, బోధనాభ్యాసన సామాగ్రి తయారీ తదితర అంశాలపై ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వడం జరిగింది. సమావేశానికి హాజరైన మండల విద్యాధికారి ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ ఉపాధ్యాయులు మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా సామర్థ్యాలను పెంపొందిం చుకోవాలని, బోధన అనేది విద్యార్థులలో ఆసక్తి రేకెత్తించేలా ఉండాలని, ప్రాథమిక స్థాయి విద్యార్థులకు చదవడం, వ్రాయడం, గణితంలో చతుర్విధ ప్రక్రియలు నేర్పించాలని సూచించారు. తద్వారా విద్యార్థులు ఉన్నత తరగతులలో చదువులో రాణిస్తారని అన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులతో మంచి కమ్యూనికేషన్‌ను కలిగి ఉండి, పాఠశాలలో వారి భాగస్వామ్యం ఉండేలా చూడాలని ఉపాధ్యాయులకు సూచించారు. కాంప్లెక్స్ మీటింగుకు రిసోర్స్ పర్సన్‌లుగా డి.రవివర్మ, బి.దామోదర్, సిహెచ్.వెంకటేశ్వర్లు, ఏ.హరిదాస్, కె.హరిప్రసాద్‌లు వ్యవహరించారని ఎంఈఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో శనిగరం స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు ఎం.సరళ, సీనియర్ ఉపాధ్యాయులు జి.వేణుగోపాల్, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, సిఆర్పిలు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవ వేడుకల్లో అంబేద్కర్ ఫోటో పెట్టాలి



**చేర్యాల, జనవరి 22 (జనంసాక్షి):** భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజున నిర్వహిస్తున్న గణతంత్ర దినోత్సవ వేడుకల్లో అంబేద్కర్ ఫోటో పెట్టాలని కోరుతూ జాతీయ మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి బుట్టి సత్యనారాయణ అధ్వర్యంలో బుధవారం సిద్దిపేట జిల్లా కలెక్టర్, జిల్లా పోలీస్ కమిషనర్, జిల్లా విద్యాశాఖ అధికారిలకు మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా బుట్టి సత్యనారాయణ మాట్లాడుతూ.. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రెండు సంవత్సరాల,11 నెలల,18 రోజులు కష్టపడి భారత రాజ్యాంగం రాయడం జరిగిందని, భారత రాజ్యాంగ అమలులోకి వచ్చిన రోజు జనవరి 26వ తేదీన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో రాజ్యాంగ రచన నిర్మాణంలో అంబేద్కర్ చేసిన కృషిని దృష్టిలో ఉంచుకొని పోలీస్, ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలతోపాటు ప్రభుత్వ విద్యాసంస్థలు ప్రైవేటు విద్యాసంస్థలు, ప్రతి జెండా ఎగరేసే దగ్గర అంబేద్కర్ ఫోటో పెట్టించాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, సిద్దిపేట జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి చంద శ్రీకాంత్, మండల నాయకులు మద్దూరి కనకయ్య, బొమ్మల ప్రవీణ్, ఎర్ర మనోజ్, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ సభల్లో గ్రామస్తుల ఆగ్రహం

- గ్రామ సభలను బహిష్కరిస్తున్న గ్రామస్తులు
- ఉద్రిక్త వాతావరణంలో కొనసాగుతున్న గ్రామసభలు



**కౌడిపల్లి, జనవరి 22, (జనంసాక్షి):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రజాపాలనలో భాగంగా మెదక్ జిల్లా కౌడిపల్లి మండల కేంద్రంలో కొనసాగుతున్న గ్రామ సభల్లో రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇల్లు, వంటి పథకాలు రాబోయే సర్పంచ్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని నాలుగు పథకాలను తీసుకొచ్చి ప్రజలను అయోమయం చేస్తున్నారని ప్రభుత్వం పై గ్రామస్తులు మండిపడ్డారు మండల పరిధిలోని కూకట్లపల్లి గ్రామంలో మొదటి రోజైన మంగళవారం గ్రామ సభ కార్యక్రమాన్ని ప్రత్యేక అధికారి ఎంపీడీవో శ్రీనివాస్, ఏపీవో పుణ్యదాస్, తోపాటు ఆయా అధికారులు గ్రామసభలో పాల్గొన్నారు కుకుట్లపల్లి గ్రామంలో ప్రజా పాలనలో 100కు పైగా దరఖాస్తులు చేసుకుంటే కేవలం 25 మందికి రావడం ఏమిటని నిలదీశారు. అనర్హులకు ఇందిరమ్మ ఇల్లు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలు మంజూరు చేయడం ఏమిటని అధికారులను సూటిగా... ప్రశ్నించారు రైతు భరోసా తప్పుడు సర్వే చేశారని గ్రామస్తులు వాపోయారు. రెండవ రోజు బుధవారం ఉదయం మహమ్మద్ నగర్, తిమ్మాపూర్, కొట్టాల, లింగంపల్లి, ఆయా గ్రామాలలో గ్రామసభలు నిర్వహించారు. కాగా ప్రశాంత వాతావరణంలో కొనసాగాల్సిన గ్రామసభలు తిమ్మాపూర్, కొట్టాల, గ్రామాలలో మాత్రం గందరగోళంగా ఉద్రిక్త వాతావరణంలో కొనసాగాయి. గ్రామ సభ వద్దకు వచ్చిన ప్రజలు గతంలో ప్రజాపాలన కార్యక్రమంలో ఇచ్చిన ఫిర్యాదులను పరిష్కరించలేదని మళ్లీ ప్రజాపాలన కార్యక్రమం పేరిట కాలయాపన చేస్తున్నారని అధికారులపై మండిపడ్డారు. కొటాల గ్రామంలో ప్రజా పాలన కోసం వేసిన టెంట్‌ను పీకేసి కుర్చీలు ఎత్తడంతో అక్కడ కాసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. తిమ్మాపూర్ గ్రామంలో ఇదే పరిస్థితి గ్రామ సభను బహిష్కరించిన గ్రామస్తులు తిమ్మాపూర్లో నిర్వహించిన గ్రామ సభను గ్రామస్తులు బహిష్కరించారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లు,ఆత్మీయ భరోసా,రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికలో అవకతవకలు జరిగాయని అధికారులు సరైన సమాధానం చెప్పడం లేదంటూ మాజీ బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు సారా రామ గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు దీంతో అసలైన లబ్ధిదారులకు అన్యాయం జరుగుతుందని మండిపడ్డారు.

## అధికారులు ప్రోటోకాల్ విస్మరించడం తగదు

- టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ముత్యం ప్రవీణ్ కుమార్



**మెదక్ జిల్లా బ్యూరో, జనవరి 22 (జనంసాక్షి):** కొల్చారం మండలంలో ఇందిరమ్మ గ్రామసభలు నిర్వహిస్తున్నటువంటి అధికారులు ప్రోటోకాల్ పాటించకుండా స్థానిక ఎమ్మెల్యే మరియు ఎంపీ ఫోటోలు లేకుండా నిర్వహించడం తగదని కొల్చారం మండల సీనియర్ బిఆర్ ఎస్ పార్టీ నాయకులు ముత్యం ప్రవీణ్ కుమార్ హెచ్చరించారు. దీనిని టిఆర్ఎస్ పార్టీ తరఫున తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు.

## లబ్ధిదారులను గుర్తించి పథకాలు మంజూరు చేయాలి

- సిపిఐ(ఎం) మండల కమిటీ సభ్యులు గొర్రె శ్రీనివాస్



**చేర్యాల, జనవరి 22, (జనంసాక్షి):** గ్రామ సభల్లో లబ్ధిదారుల గురించి వెంటనే సంక్షేమ పథకాలు మంజూరు చేయాలని సిపిఐ(ఎం) మండల కమిటీ సభ్యులు గొర్రె శ్రీనివాస్ డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని చుంచనకోట గ్రామంలో జరిగిన గ్రామ సభలో అధికారులను నిలదీశారు. ఎన్నో సంవత్సరాలుగా రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, పెన్షన్ లు లేక ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేసి వెంటనే సంక్షేమ పథకాలు అర్హులైన పేద ప్రజల అందరికీ అందజేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

## టేకూర్‌లో శోభాయమానంగా బోనాల ఊరేగింపు



**న్యాల్‌కల్, జనవరి 22, (జనంసాక్షి):** బోనాల ఊరేగింపుతో మండలంలోని టేకూర్ గ్రామం భక్తజనంతో శోభిల్లింది. పదుల సంఖ్యలో మహిళలు బోనాలతో ఊరేగింపు చేపట్టారు. భజనలు, కోలాట, ఆట, పాటలతో ఘనంగా బోనాల ఊరేగింపు నిర్వహించారు. గత రెండు సంవత్సరాల క్రితం గ్రామంలోని శిథిలమైన గ్రామ దేవతల ఆలయాలకు భక్తులు పునర్నిర్మాణం చేపట్టారు. గత రెండు సంవత్సరాలుగా కార్యక్రమంలో భాగంగా బోనాల ఊరేగింపు చేపట్టేవారు. గ్రామ దేవతల ఆలయాల పునర్నిర్మాణం చేపట్టి మూడు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా బుధవారం తాజాగా గ్రామంలో గ్రామ దేవతలకు ఘనంగా బోనాల ఊరేగింపు నిర్వహించారు. గ్రామంలోని ప్రధాన బసవేశ్వర కూడలి నుండి మొదలు కొని గ్రామంలోని ప్రధాన వీధుల్లో మహిళలు బోనాల ఊరేగింపు చేపట్టారు. వందలాదిగా తరలివచ్చిన భక్తజనంతో గ్రామంలో ఆధ్యాత్మికతతో శోభిల్లింది. స్థానిక భక్తులతో పాటు సమీపంలోని వివిధ గ్రామాలకు చెందిన భక్తులు తరలివచ్చి బోనాల ఊరేగింపును వీక్షించారు. అనంతరం గ్రామ దేవతలను దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.